ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5
అనకాపల్లి
జిల్లా వార్తలు
శుక్రవారం 25 ఏప్రిల్ 2025



బోగస్ పింఛన్ల ఏరివేత

గత ప్రభుత్వంలో పలువురు అనర్హులకు పెన్షన్లు మంజూరు చేసినట్టు ఫిర్యాదులు



జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ కార్యాలయం

- తొలుత దివ్యాంగులు, వ్యాధి బాధితుల పింఛన్లపై దృష్టి
- వైద్య బృందాలతో ఇంటింటికి వెళుతున్న డీఆర్‌డీఏ అధికారులు
- ఇప్పటికే పలు మండలాల్లో అనర్హుల గుర్తింపు
- తప్పుడు ధ్రువీకరణ పత్రాలు ఇచ్చిన వైద్యులపైనా చర్యలు

(అనకాపల్లి-ఆంధ్రజ్యోతి)

జిల్లాలో బోగస్ పింఛన్ల ఏరివేతకు రంగం సిద్ధమైంది. ముఖ్యంగా దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి సంబంధించి గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అనర్హులకు పింఛన్లు మంజూరు చేసినట్టు ఆరోపణలు, ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. అనర్హులను గుర్తించడానికి క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలని ప్రభుత్వం నుంచి జిల్లా అధికారులకు గతంలోనే ఆదేశాలు అందాయి. దివ్యాంగ పింఛన్ల తనిఖీలు పూర్తయ్యే వరకు కొత్తగా దివ్యాంగ ధ్రువీకరణ పత్రాలు జారీ చేయవద్దని ఉత్తర్వులు జారీ అయ్యాయి. దీంతో జనవరి నుంచి సదరం క్యాంపుల ఏర్పాటు, ధ్రువీకరణ పత్రాల జారీని నిలిపివేశారు.

గత వైసీపీ ప్రభుత్వం దివ్యాంగులకు నెలకు రూ.3 వేలు మాత్రమే ఇవ్వగా, కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ఏకంగా రెట్టింపు.. రూ.6 వేలకు పెంచింది. అలాగే పక్షవాతంతో వీల్‌చైర్ లేదా మంచానికే పరిమితమైన వారు, తీవ్రమైన కండరాల బలహీనతతో బాధపడుతున్న వారు, కుష్ఠువ్యాధిగ్రస్థులు, డయాలసిస్ చేయించుకుంటున్న వారికి, ఇంకా ప్రాణాంతక వ్యాధులతో బాధపడుతున్న వారికి గత ప్రభుత్వం నెలకు రూ.10 వేలు పింఛన్‌గా ఇవ్వగా, కూటమి ప్రభుత్వం దీనిని రూ.15 వేలకు పెంచింది. అయితే ఈ రెండు కేటగిరీలకు సంబంధించి పలువురు అనర్హులు పింఛన్లు పొందుతున్నట్టు ప్రభుత్వానికి పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందాయి. దీంతో క్షేత్రస్థాయిలో రీవెరిఫికేషన్ (పునఃపరిశీలన) చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు తగిన మార్గదర్శకాలు జారీ అయ్యాయి. దీంతో డీఆర్‌డీఏ అధికారులు బోగస్ పింఛన్‌ల ఏరివేతకు రంగంలో దిగారు. దివ్యాంగ పింఛన్లు పొందుతున్న వారు జిల్లాలో 30,845 మంది, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నట్టు పింఛన్లు పొందుతున్న వారు 601 మంది వున్నారు. ఈ రెండు కేటగిరీలకు చెందిన పింఛన్‌దారుల వివరాలను తనిఖీ చేస్తున్నారు. అనుమానం వున్న వ్యక్తులను ప్రత్యేక వైద్య బృందాలు వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేస్తున్నాయి. అనకాపల్లి, నర్సీపట్నం అసెంబ్లీ నియోజకవర్గాల్లోని మండలాల్లో 60 మంది వరకు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నట్టు ధ్రువీకరణ పత్రాలు సృష్టించి అక్రమంగా పింఛన్ డబ్బులు తీసుకుంటున్నట్టు గుర్తించారు. ఇదే తరహాలో దివ్యాంగ పింఛన్‌దారుల్లో అనర్హులను గుర్తిస్తున్నారు. ఈ ప్రక్రియను నెలాఖరునాటికి పూర్తి చేసి, గ్రామీణ పేదరిక నిర్మూలన సంఘం (సెర్ప్) ముఖ్య కార్యనిర్వాహణాధికారికి నివేదిక అందజేయనున్నారు. ఇదే సమయంలో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అనర్హులకు అంగవైకల్య సర్టిఫికెట్లు (సదరం) జారీ చేసిన వైద్యులను గుర్తించి, వారిపై కలెక్టర్ చైర్మన్‌గా ఉన్న జిల్లాస్థాయి పింఛన్ వెరిఫికేషన్ సమన్వయ కమిటీ చర్యలు తీసుకుంటుంది.

డీఎల్‌పురం పంచాయతీకి పురస్కారం



ఉత్తమ పంచాయతీ పురస్కారాన్ని స్వీకరిస్తున్న డీఎల్‌పురం సర్పంచ్ కిల్లాడ రామకృష్ణ

-వార్త 8వ పేజీలో

హిందువులే లక్ష్యంగా ఉగ్ర దాడులు

- ఇలాంటి ఘటనలపై ప్రతి ఒక్కరూ స్పందించాలి
- ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కల్యాణ్

పహల్గాం ఘటనలో మృతిచెందిన విశాఖ వాసి చంద్రమౌళి కుటుంబాన్ని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ గురువారం రాత్రి పరామర్శించారు. ముందుగా జిల్లా పరిషత్ జంక్షన్ దగ్గరున్న కనకదుర్గ ఆస్పత్రిలో చంద్రమౌళి మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అక్కడి నుంచి పాండురంగాపురంలో ఉన్న చంద్రమౌళి నివాసానికి వెళ్లి ఆయన భార్య నాగమణి, కుటుంబీకులతో మాట్లాడి ధైర్యం చెప్పారు.

చంద్రమౌళి మృతదేహాన్ని ఉంచిన ఫ్రీజర్‌పై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పిస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్. చిత్రంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, హోం మంత్రి వంగలపూడి అనిత ఉన్నారు



-వార్త మెయిన్ ఎడిషన్‌లో

శరవేగంగా విత్తన గిడ్డంగి

గంధవరంలో చురుగ్గా సాగుతున్న నిర్మాణ పనులు

- సెప్టెంబరు నాటికి పూర్తవుతాయని అంచనా
- 2026 ఖరీఫ్ నుంచి విత్తన శుద్ధి, రైతులకు విత్తనాలు సరఫరా
- విశాఖ, అల్లూరి జిల్లాల్లో కూడా విత్తన గిడ్డంగులు
- చింతపల్లి, పద్మనాభం మండలం కృష్ణాపురంలో భూసేకరణ

చోడవరం, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి):
మండలంలోని గంధవరంలో ఏర్పాటవుతున్న జిల్లాస్థాయి విత్తన గిడ్డంగి, విత్తన శుద్ధి కేంద్రం మరో ఐదారు నెలల్లో అందుబాటులోకి రానున్నది. గత ఏడాది కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత సుమారు రూ.4.7 కోట్లతో చేపట్టిన పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఈ కేంద్రం నిర్మాణ పనులు పూర్తయితే ఉమ్మడి విశాఖ జిల్లా రైతులకు ఇక్కడి నుంచే వివిధ రకాల విత్తనాలు సరఫరా అవుతాయి.

ఉమ్మడి విశాఖ జిల్లాలో ఎక్కడా విత్తన గిడ్డంగి లేదు. జిల్లా రైతులకు అవసరమైన విత్తనాలు విజయనగరం జిల్లాలోని గోదాము నుంచి సరఫరా అవుతుంటాయి. ఈ నేపథ్యంలో జిల్లా రైతులకు వివిధ పంటల సాగుకు మేలైన విత్తనాలను అందజేయడానికి జిల్లాలోనే విత్తన గిడ్డంగి ఏర్పాటు చేయాలని టీడీపీ గతంలో అధికారంలో వున్నప్పుడు 2108లో నిర్ణయించింది. చోడవరం మండలం గంధవరంలో విత్తన గిడ్డంగి, విత్తనశుద్ధి కేంద్రం ఏర్పాటుకు అనుమతి ఇచ్చి, దీనికి ఐదు ఎకరాలు కేటాయించింది. స్థల సేకరణ పూర్తయ్యే సమయానికి రాష్ట్రంలో ఎన్నికలు జరిగి వైసీపీ అధికారంలోకి వచ్చింది. ఏడాది వరకు విత్తన గిడ్డంగి, విత్తన శుద్ధి కేంద్రం నిర్మాణం గురించి పాలకులు పట్టించుకోలేదు. ఎట్టకేలకు రూ.4.7 కోట్ల అంచనా వ్యయంతో 2020 జూలై 9వ తేదీన అప్పటి మంత్రులు కురసాల కన్నబాబు, ముత్తంశెట్టి శ్రీనివాసరావు, రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి శంకుస్థాపన చేశారు. 40 వేల క్వింటాళ్ల నిల్వ సామర్థ్యం కలిగిన వీటి నిర్మాణ పనులను ఏడాదిలో పూర్తిచేసి, రైతులకు అందుబాటులోకి తీసుకువస్తామని ప్రకటించారు. కానీ శంకుస్థాపన చేసిన తరువాత సుమారు నాలుగేళ్లపాటు అధికారంలో వున్నప్పటికీ పునాదులు కూడా నిర్మించలేదు.



గంధవరంలో చురుగ్గా సాగుతున్న విత్తన గిడ్డంగి, విత్తనశుద్ధి కేంద్రం నిర్మాణ పనులు



కూటమి ప్రభుత్వం రాకతో కదలిక

వైసీపీ హయాంలో నాలుగేళ్లపాటు శిలాఫలకానికే పరిమితమైన విత్తన గిడ్డంగి, విత్తన శుద్ధి కేంద్రం నిర్మాణ పనులకు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత కదలిక వచ్చింది. స్థానిక ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు తరచూ గంధవరం వెళ్లి నిర్మాణ పనులను పరిశీలిస్తున్నారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొల్లు రవీంద్ర ఇటీవల పరిశీలించి, త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సెప్టెంబరునాటికి ... మిగతా 8వ పేజీలో

పప్పుశెట్టిపాలెం సర్పంచ్ చెక్ పవర్ రద్దు

- దుర్వినియోగం చేసిన రూ.2.94 లక్షలు రికవరీకి ఆదేశాలు

గొలుగొండ, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి):
మండలంలోని పప్పుశెట్టిపాలెం పంచాయతీ సర్పంచ్ మాకిరెడ్డి విజయలక్ష్మి చెక్ పవర్‌ను జిల్లా పంచాయతీ అధికారి శిరీషారాణి రద్దు చేశారు. ఈ మేరకు గురువారం ఎంపీడీవో కార్యాలయానికి ఉత్తర్వులు చేరాయి. దీనికి సంబంధించి వివరాలిలా వున్నాయి. పప్పుశెట్టిపాలెం పంచాయతీలోని జమ్మదేవిపేటలో సామాజిక భవన నిర్మాణానికి అయిన వ్యయంలో కొంతసొమ్మును ప్రజల చందాల రూపంలో ఇచ్చారు. అయితే సర్పంచ్ బిల్లులు పెట్టుకుని రూ.2.94 లక్షలు స్వాహా చేశారంటూ వార్డుమెంబర్లు బెల్లపు కొండలరావు, మాకిరెడ్డి వరహాల బాబు, జమ్మదేవిపేట గ్రామస్థులు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎంపీడీవో, ఇన్‌చార్జి ఈవోపీఆర్‌డీ, పలుగ్రామాల కార్యదర్శులు జమ్మదేవిపేట వచ్చి విచారణ చేపట్టారు. సామాజిక భవనం పునాదుల వరకు గ్రామస్థులు చందాలు వేసుకుని నిర్మించినట్టు విచారణలో తేలింది. సామాజిక భవన నిర్మాణానికి రూ.4.8 లక్షలను పంచాయతీ సాధారణ నిధుల నుంచి ... మిగతా 8వ పేజీలో

మంచంపట్టిన నేరేడుబంద

కొండశిఖర గిరిజన గ్రామంలో పలువురికి జ్వరాలు

- ఒకరి పరిస్థితి తీవ్రంగా ఉండడంతో నర్సీపట్నం ఆస్పత్రికి తరలింపు
- గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు
- ముగ్గురికి మలేరియా పాజిటివ్‌గా నిర్ధారణ
- మిగిలిన వారికి సాధారణ జ్వరం, కీళ్లనొప్పులు, జలుబు



జ్వరంతో బాధపడున్న అక్క, తమ్ముడు పాంగి అంకిత, అభిషేక్

రావికమతం, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి):
మండలంలోని చీమలపాడు పంచాయతీ శివారులో కొండ శిఖర గిరిజన గ్రామం నేరేడుబందలో పలువురు జ్వరాలబారిన పడ్డారు. సుమారు 60 మంది జనాభా వున్న ఈ గ్రామంలో వివిధ కుటుంబాలకు చెందిన 13 మంది జ్వరంతో బాధపడుతున్నారు. వీరిలో పాంగి అంకిత (10), పాంగి అభిషేక్ (7), కిల్లో సుందరరావు (15), డిప్పల శివాజీ (18), కిల్లో కమల (4), సీదిరి రత్నం(45), పాంగి సాయి (8), కిల్లో ప్రభాస్ (7), కె.భాస్కరరావు(7), సీదిరి బొంజిబాబు (12), విష్ణు (16), పాంగి రక్షిత(12) వున్నారు. పరిస్థితి విషమంగా ఉన్న కిల్లో ప్రభాస్‌ను కుటుంబ సభ్యులు నర్సీపట్నం ఏరియా ఆస్పత్రికి తరలించారు. నేరేడుబందలో జ్వరాలు ప్రబలినట్టు సమాచారం అందుకున్న కొత్తకోట పీహెచ్‌సీ వైద్యులు, సిబ్బంది గురువారం గ్రామానికి వెళ్లి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. గ్రామంలో అందరికీ ఆర్‌డీటీ పరీక్షలు నిర్వహించారు. నర్సీపట్నం ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కిల్లో ప్రభాస్‌కు మలేరియా పాజిటివ్‌గా రిపోర్టు వచ్చిందని వైద్య సిబ్బంది చెప్పారు. గ్రామంలో వున్న వారిలో మరో ఇద్దరికి మలేరియా నిర్ధారణ అయ్యిందని, మిగిలిన వారు సాధారణ జ్వరం, కీళ్లనొప్పులు, జలుబుతో బాధపడున్నట్టు హెచ్ఎస్ రమణ చెప్పారు.



జ్వరంతో బాధపడుతున్న కిల్లో ప్రభాస్. ఇతడిని నర్సీపట్నం ఏరియా ఆస్పత్రికి తరలించగా మలేరియా పాజిటివ్‌గా రిపోర్ట్ వచ్చింది.



నిర్మానుష్యంగా మారిన కృష్ణాదేవిపేట ప్రధాన రహదారి

రారెత్తించిన భానుడు

- ఎండ వేడి, వడగాడ్పులు
- ఉక్కపోతతో జనం ఉక్కిరి బిక్కిరి

(ఆంధ్రజ్యోతి- న్యూస్‌నెట్‌వర్క్)
జిల్లాలో సముద్రానికి దూరంగా వున్న పశ్చిమ, వాయువ్య మండలాల్లో గురువారం వేడి వాతావరణం నెలకొంది. చోడవరం, మాడుగుల, నర్సీపట్నం నియోజకవర్గాలతోపాటు పాయకరావుపేట నియోజకవర్గంలోని కోటవురట్ల మండలంలో ఎండ తీవ్రత అధికంగా వుంది. ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం వరకు వడగాడ్పులు వీచాయి. నాలుగు మండలాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు పైబడి నమోదయ్యాయి. ఉదయం పది గంటల నుంచి రహదారులపై జనసంచారం తగ్గిపోయింది. ప్రధాన రహదారులు సైతం నిర్మానుష్యంగా కనిపించాయి. ఎండ వేడితోపాటు గాలిలో తేమ శాతం ఎక్కువ వుండడం వల్ల ఉక్కపోతతో జనం ఇబ్బంది పడ్డారు. కాగా జిల్లాలో అత్యధికంగా రావికమతం మండలంలో 41.1 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. ఇంకా కోటవురట్ల మండలంలో 40.7, మాకవరపాలెంలో 40.7, అనకాపల్లిలో 40.2, బుచ్చెయ్యపేటలో 39.5, కె.కోటపాడులో 39.3, కశింకోటలో 39.2, మాడుగులలో 39.1, సబ్బవరంలో 39 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

మత్స్యకారులకు భరోసా రేపు

వేట నిషేధ కాలంలో ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం

- ఒక్కో మత్స్యకారుడికి రూ.20 వేల చొప్పున భృతి
- జిల్లాలో 12 వేల మందికి రూ.24 కోట్లు విడుదల
- నక్కపల్లిలో హోం మంత్రి అనిత చేతుల మీదుగా పంపిణీ



నక్కపల్లిలో మత్స్యకార నాయకులతో సమావేశమైన ఫిషరీస్ ఏడీ ప్రసాద్

నక్కపల్లి, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి):
సముద్రంలో చేపల వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు ప్రభుత్వం ఈ నెల 26వ తేదీన భృతి అందజేయనున్నది. శనివారం నక్కపల్లిలో ఏర్పాటు చేసే జిల్లాస్థాయి కార్యక్రమంలో రాష్ట్ర హోం, విపత్తుల శాఖ మంత్రి వంగలపూడి అనిత, మత్స్యకారులకు భృతి పంపిణీ చేస్తారని మత్స్య శాఖ సహాయ సంచాలకులు ప్రసాద్ చెప్పారు. ఇందులో భాగంగా గురువారం సాయంత్రం మత్స్యకార సంఘాల నాయకులతో నక్కపల్లి మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'మత్స్యకార భరోసా' పథకం కింద ఒక్కొక్కరికి రూ.20 వేల చొప్పున జిల్లాలో 12 వేల మంది మత్స్యకారులకు రూ.24 కోట్లను ప్రభుత్వం విడుదల చేసిందని చెప్పారు. సభ నిర్వహణకు ... మిగతా 8వ పేజీలో

ఉత్తమ పంచాయతీగా ఎం.జగన్నాథపురం

- విశాఖ కలెక్టర్ నుంచి పురస్కారం అందుకున్న సర్పంచ్ బుల్లెమ్మ



సర్పంచ్ బుల్లెమ్మను సన్మానించి పురస్కారాన్ని అందజేస్తున్న కలెక్టర్ హరేంధిర ప్రసాద్. పక్కన జడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర, వైస్‌చైర్‌పర్సన్ బీపీ సత్యవతి

అచ్యుతాపురం రూరల్, ఏప్రిల్ 24, (ఆంధ్రజ్యోతి):
మండలంలోని ఎం.జగన్నాథపురం సర్పంచ్ కరెడ్ల బుల్లెమ్మ జిల్లాస్థాయిలో ఉత్తమ పంచాయతీ పురస్కారాన్ని అందుకున్నారు. జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా గురువారం విశాఖలోని జిల్లా పరిషత్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ హరేంధిర ప్రసాద్.. ఆమెకు పురస్కారాన్ని అందజేసి, శాలువాతో సత్కరించారు. అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ ఎం.జగన్నాథపురం పంచాయతీని దత్తత తీసుకుని అభివృద్ధికి అన్ని విధాలా సహకరించారు. ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ తోడ్పాటుతో కోటి రూపాయలతో అభివృద్ధి పనులు చేశారు. పురస్కారాన్ని అందుకున్న సందర్భంగా ఆమె ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, స్థానిక ఎమ్మెల్యే విజయ్‌కుమార్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. పంచాయతీ ప్రజలు, అధికారులు, నాయకుల సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధిని చేస్తానని కరెడ్ల బుల్లెమ్మ చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ జె.సుభద్ర, వైస్‌చైర్‌పర్సన్ బీశెట్టి వరహా సత్యవతి, తదితరులు పాల్గొన్నారు.


అప్పారాయుడుపాలెం రోడ్డు దుస్థితి

ప్రయాణించలేకపోతున్నాం.. పట్టించుకోండి..

- గోతులమయమైన అప్పారాయుడుపాలెం రోడ్డు
- రాకపోకలకు ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

రాంబిల్లి, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని జంగాలపాలెం జంక్షన్ నుంచి అప్పారాయుడుపాలెం వెళ్లే రోడ్డు గుంతలమయం కావడంతో వాహనదారులు ప్రయాణం చేయలేకపోతున్నారు. ఈ రోడ్డులో నిత్యం రాకపోకలు సాగించే వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి రోజూ రాంబిల్లి పరిసర ప్రాంతాలకు చెందిన వారు, ఎస్ఈజడ్ లోని గ్రామాల ప్రజలు ఎలమంచిలి వెళ్లేందుకు దగ్గర మార్గం కావడంతో రాకపోకలు సాగిస్తుంటారు. మూడు కిలోమీటర్లు దూరం ఉన్న ఈ రోడ్డులో అడుగడుగునా భారీ గోతులు ఏర్పడ్డాయి. అలాగే రోడ్డు కోతకు గురై.. రాళ్లు తేలిపోయి ప్రమాదకరంగా మారింది. వర్షం పడితే ఈ రోడ్డులో ఏర్పడిన గోతుల్లో నీరు చేరి రాకపోకలకు మరింత తిప్పలు పడుతున్నారు. ఈ సమయంలో ప్రమాదాలకు గురవుతున్నారు. గత ఐదేళ్లుగా ఈ రోడ్డు పరిస్థితి అధ్వానంగా ఉన్నప్పటికీ అప్పటి వైసీపీ పాలకులు, అధికారులు కనీసం పట్టించుకోలేదని వాహనదారులు ఆరోపిస్తున్నారు. రోజురోజుకు ఈ రోడ్డు పరిస్థితి మరింత అధ్వానంగా మారుతుండడంతో ప్రయాణాలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. ప్రస్తుత ప్రభుత్వ పాలకులు స్పందించి ఈ రోడ్డుకు మరమ్మతులు చేసి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

పాత కక్షలతో దాడి

మునగపాక, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని యాదగిరిపాలెంలో పాత కక్షలతో ఒక వ్యక్తిపై దాడి జరిగినట్టు స్థానిక ఎస్.ఐ పి.ప్రసాదరావు తెలిపారు. మండలంలో యాదగిరిపాలెంలో బుధవారం రాత్రి వివాహ ఫంక్షన్‌లో కరణం నాగేశ్వరరావును అదే గ్రామానికి చెందిన యాదగిరి గోవింద, యాదగిరి నాగఅప్పారావు, రౌతు చిరంజీవి, రౌతు నాగ గణేష్ దాడి చేశారన్నారు. నాగేశ్వరరావు చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఎస్.రాయవరం, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): కొరుప్రోలు, ఎస్.రాయవరం సబ్‌స్టేషన్ల పరిధిలో పలు గ్రామాల్లో శుక్ర వారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఏపీఈపీడీసీఎల్ అనకాపల్లి ఈఈ కె. రాజశేఖర్ తెలిపారు. విద్యుత్ లైన్లపై ఉన్న చెట్ల కొమ్మల నరికివేసేందుకు ఎస్.రాయవరం ఎంహెచ్‌క్యూ, సైతారుపేట, సర్వసిద్ధి, ఉప్పరాపల్లి, వెంకటాపురం, కర్రివానిపాలెం, లింగరాజుపాలెం, పేటసూదిపురం, జేవీపాలెం, బసవపాడు, వాకపాడు, పెదఉప్పలం గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

పేకాట శిబిరంపై దాడి

నక్కపల్లి, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చినదొడ్డిగల్లు గ్రామానికి ఆనుకుని మామిడి తోటలలో పేకాట శిబిరంపై గురువారం సీఐ కుమారస్వామి, ఎస్ఐ సన్నిబాబు సిబ్బందితో దాడి చేశారు. ఈ దాడిలో ఏడుగురు జూదరులను పట్టుకుని, వారి నుంచి రూ 35,230 నగదు స్వాధీనపర్చుకున్నట్టు సీఐ కుమారస్వామి తెలిపారు.

ఉగ్రదాడిపై జనసేన నిరసన


కోటవురట్లలో కొవ్వొత్తులతో ర్యాలీ చేస్తున్న జన సైనికులు


నక్కపల్లిలో నిరసన చేపట్టిన జనసేన నాయకులు


ఎలమంచిలి నిరసన శిబిరంలో పాల్గొన్న కూటమి నేతలు

పాయకరావుపేట, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): కశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని ఖండిస్తూ జనసేన పార్టీ ప్రకటించిన మూడు రోజుల సంతాప దినాల కార్యక్రమంలో భాగంగా రెండో రోజు గురువారం పాయకరావుపేటలో ఆ పార్టీ నాయకులు మౌన దీక్ష చేపట్టారు. స్థానిక పార్టీ కార్యాలయం వద్ద నియోజకవర్గ ఇన్‌చార్జి గెడ్డం బుజ్జి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు నల్ల రిబ్బన్లు ధరించి ప్లకార్డుల ప్రదర్శనతో మౌన దీక్ష చేపట్టారు. కార్యక్రమంలో నాయ కులు గెడ్డం కన్నబాబు, గెడ్డం చైతన్య, పల్లి దుర్గా రావు, మాకినీడు చిట్టిబాబు, ఎగదాసు నానాజీ, జగ్గన్నదొర, గీసాల పద్మ, కర్రి బాబూరావు, కట్టా నరసయ్య పాల్గొన్నారు.

నక్కపల్లిలో..

కశ్మీర్ ఉగ్రదాడులను జనసేన పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. గురువారం నక్కపల్లి జనసేన పార్టీ కార్యాలయం వద్ద ఏపీ సివిల్ సప్లయ్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బోడపాటి శివదత్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు పహల్గాం దాడుల్లో మృతి చెందిన వారి కోసం సంతాప దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా శివదత్ మాట్లాడుతూ ఉగ్రవాదులు, వారికి సహకరిస్తున్న పాక్‌కు గట్టి బుద్ధి చెప్పాలని ప్రజలు కోరుకుంటున్నారని, మోదీ నేతృత్వంలో కేంద్రం సరైన చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఆకేటి గోవిందరావు, కురందాసు అప్పలరాజు, పాము గణేశ్, పిక్కి స్వామి, యలమంచిలి చంద్రరావు, బత్తిన గోవిందరావు, బంగారి రాజు, ఎరుపిల్లి చిన్న, తులసి, మంగబాబు పాల్గొన్నారు.

ఎలమంచిలిలో..

ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ పట్టణంలోని ప్రధాన రోడ్డు పక్కన ఏర్పాటు చేసిన శిబిరంలో గురువారం పెద్ద సంఖ్యలో నేతలు, స్థానికులు పాల్గొన్నారు. కశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి చాలా అమానుషమని, ఈ చర్యను యావత్ దేశం వ్యతిరేకిస్తుందని పలువురు నేతలు అన్నారు. వైస్ ఎంపీపీ రాజాన శేషు, టీడీపీ నేతలు గొర్లె నానాజీ, కొఠారు సాంబ, కరణం రవి, గొర్లె బాబూరావు జనసేన నేతలు అన్నం బాబుజీ, లవుడు లోవరాజు, భాస్కరరావు, లంక రాజు తదితరులు పాల్గొన్నారు.


పాయకరావుపేటలో మౌనదీక్ష చేస్తున్న జనసేన నేతలు

కోటవురట్లలో..

కోటవురట్లలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఉగ్ర దాడిలో మరణించి వారి ఆత్మకు శాంతి కలగాలని గురువారం రాత్రి కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ స్థానిక తహసీల్దార్ కార్యాలయం నుంచి కోటవురట్ల జంక్షన్ వరకు సాగింది. ఈ సందర్భంగా రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివదత్ మాట్లాడుతూ కశ్మీర్‌లో టూరిస్టులపై ఉగ్రవాదులు దాడి చేయడం క్రూరమైన చర్య అని అన్నారు. కార్యక్రమంలో జనసేన అనకాపల్లి జిల్లా కార్యదర్శి ఆకేటి గోవిందరావు, జిల్లా సహాయ కార్యదర్శి కురందాసు అప్పలరాజు, బత్తులబాబురావు, జవ్వాది బద్రి, తంగేటి శ్రీనివాసరావు, టీడీపీ నాయకుడు సుంకర్ బాబ్జి పాల్గొన్నారు.

ఇంటర్ నూతన విద్యా విధానంపై అవగాహన అవసరం : డీఐఈవో


ఎలమంచిలి జూనియర్ కళాశాలలో ఆన్‌లైన్ ఓరియంటేషన్ ప్రోగ్రామ్‌లో సూచనలిస్తున్న డీఐఈవో బి. సుజాత

ఎలమంచిలి, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): ఇంటర్‌లో అమలు చేయనున్న నూతన విద్యా విధానంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని డీఐఈవో బి. సుజాత అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో జిల్లాలోని అన్ని కళాశాలల ప్రిన్సిపాళ్లకు ఆన్‌లైన్ ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈనెల 24వ తేదీ నుంచి వచ్చే నెల 6వ తేదీ వరకూ సబ్జెక్టుల వారీగా అధ్యాపకులకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ఈ విధానంలో మార్పు చేసిన నూతన సిలబస్, నూతన ప్రశ్నాపత్రంపై శిక్షణ అందిస్తున్నట్టు చెప్పారు. ఈ శిక్షణలో సబ్జెక్టుల వారీగా అందించే సూచనలు, సలహాలను అందిపుచ్చుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలి

- టీడీపీ మండల అధ్యక్షుడు చిట్టిబాబు


అరట్లకోటలో సమావేశమైన టీడీపీ నాయకులు, కార్యకర్తలు

పాయకరావుపేట రూరల్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలని టీడీపీ మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు అన్నారు. గురువారం టీడీపీ సంస్థాగత ఎన్నికలలో భాగంగా మండలంలోని పాల్తేరు, అరట్లకోట, మంగవరం, సత్యవరం, తదితర గ్రామాలలో నాయకులు, కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో టీడీపీ శ్రేణుల ఏకాభిప్రాయం మేరకు గ్రామ శాఖ అధ్యక్షులు, బూత్ ఇన్‌చార్జులను నియమించారు. ఈ సందర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ క్రమశిక్షణ గలిగిన టీడీపీలో గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు అందరూ నిబద్ధతతో పనిచేయాలన్నారు. పార్టీ పటిష్ఠతకు కష్టపడాలన్నారు. పాల్తేరు, అరట్లకోట గ్రామ శాఖ అధ్యక్షులుగా కొంకిపూడి రమేశ్, కట్టా శ్రీనులను నియమించారు. కార్యక్రమంలో పార్టీ పరిశీలకులు వెంకటేశ్వరరావు, టీడీపీ నాయకులు కంకిపాటి వెంకటేశ్వరరావు, దేవవరపు రాజిబాబు, చిక్కాల శ్రీనివాసరావు, బొంది కాశీవిశ్వనాథ్, చింతకాయల రాంబాబు, దేవవరపు గోవిందు, ఆనంద్, కొండబాబు, కీర్తి సీతారాం, ఏనుగు చిన్నా, పెదిరెడ్డి శ్రీరాములు, వాసు, నాగేశ్వరరావు, వేములపూడి అప్పారావు పాల్గొన్నారు.

సందడిగా నూకాంబిక సారె ఊరేగింపు

ఎస్.రాయవరం, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): ఎస్.రాయవరంలో 27వ తేదీన జరగనున్న నూకాంబిక జాతరలో భాగంగా గురువారం సాయంత్రం మహిళలు అమ్మవారికి సారెను సమర్పిం చారు. పలు రకాల పిండి వంటల సారెను గ్రామంలో ఊరేగించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కందుల వెంకటేశ్వరరావు, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ దుబాసి రమేష్, కమిటీ సభ్యులు కర్రి శ్రీనివాసరావు, కోన బుజ్జి, అంకాబత్తుల రమణ, గొంతిన నరసింగరావు, భీమరశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

ఎస్.రాయవరం, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వమ్మవరం గ్రామ శివారులో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై గురువారం దాడి చేసి ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేసి వారి నుంచి రూ 7300 నగదు స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ విభీషణరావు తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం


పాయకరావుపేట పంచాయతీ కార్యాలయంలో అంబేడ్కర్, గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేస్తున్న దృశ్యం


ఎస్.రాయవరం: తిమ్మాపురం పంచాయతీలో కేక్ కట్ చేస్తున్న సర్పంచ్ కర్రి సత్యనారాయణ

ఎలమంచిలి, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో గురువారం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ బోదెపు గోవింద్ మహాత్మ గాంధీజీ, డాక్టర్ బీఆర్. అంబేడ్కర్‌ల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ గోవింద్ మాట్లాడుతూ పంచాయతీరాజ్ వ్యవస్థ మరింత బలోపేతం కావాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కొండలరావు, ఏఓ. ప్రసాద్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అచ్యుతాపురం రూరల్‌లో..

మండలంలో పలు పంచాయతీల్లో గురువారం జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఆయా పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించి, భవిష్యత్తు అభివృద్ధి ప్రణాళికలు తయారు చేశారు. మండలంలోని ఆవరాజంలో కార్యదర్శి రమణ, సర్పంచ్ వియ్యపు నానాజీల ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. పలు సమస్యలపై చర్చించి తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వార్డు సభ్యులు, కూటమి నాయకులు హాజరయ్యారు.

పాయకరావుపేటలో..

పంచాయతీరాజ్ దినోత్సవాన్ని గురువారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎంపీడీఓ ఎ.జయప్రకాశరావు తదితరులు మహాత్మాగాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ సీహెచ్.చంద్రశేఖర్, ఏఓ సీహెచ్ఆర్‌కే.వర్మ, పలువురు ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఉప సర్పంచ్ జగతా భవానీ తదితరులు డాక్టర్ బీఆర్.అంబేడ్కర్, గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ సీహెచ్.చంద్రశేఖర్, జగతా శ్రీను, వార్డు సభ్యులు మలిపెద్ది వెంకటరమణ, నారపురెడ్డి పద్మ, పిరాది రాజు, ఇన్‌చార్జి పంచాయతీ కార్యదర్శి అప్పలశివరాం పాల్గొన్నారు.

ఎస్.రాయవరంలో..

మండలంలోని పలు గ్రామాల్లో గురువారం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తిమ్మాపురంలో గ్రామ సర్పంచ్ కర్రి సత్యనారాయణ, పంచాయతీ సిబ్బంది కేక్ కట్ చేసి అందరికి పంచారు. అనంతరం ఏర్పాటు చేసిన గ్రామసభలో పలు విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


ఎలమంచిలిలో గాంధీ, అంబేడ్కర్ చిత్రపటాల వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ బోదెపు గోవింద్, ఎంపీడీఓ కొండలరావు


ఎండల తీవ్రతకు కోటవురట్ల జంక్షన్‌లో తగ్గిన రాకపోకలు

మండుతున్న భానుడు

కోటవురట్ల, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): గత ఐదు రోజులుగా భానుడు భగ్గుమంటున్నాడు. సూర్య తాపం, వడగాలులతో వాతావరణం నిప్పుల కుంపటిలా ఉంటోంది. దీంతో కోటవురట్ల మెయిన్ రోడ్డు నిర్మానుష్యంగా కనిపిస్తున్నది. ఐదు రోజులనుంచి ఉదయం 9 గంటల నుంచి వడగాడ్పులు వీయడంతో ఇళ్లలోంచి బయటకు రావడానికి ప్రజలు భయపడుతున్నారు. గురువారం కోటవురట్లలో ఉష్ణోగ్రత 37 డిగ్రీలు, రాజుపేటలో ఉష్ణోగ్రత 41 డిగ్రీలు నమోదయ్యాయి. గాలిలో తేమ శాతం అధికంగా ఉండడంతో వడగాడ్పులు వీచాయి. పగటి పూట ఉష్ణోగ్రతలు పెరుగుతుండడంతో ప్రజలకు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. వేడిగాలులు వీస్తుండడంతో మధ్యాహ్నం సమయాల్లో ప్రధాన రహదారులలో జనసంచారం లేక బోసిపోతున్నాయి.

సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

పాయకరావుపేట, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆరాధనోత్సవాల్లో భాగంగా గురు వారం పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక వృద్ధాశ్రమంలో వృద్ధులకు భోజనంతో పాటు మెయిన్‌రోడ్డు పక్కన ఎండలో దుకాణాలు పెట్టుకున్న చిరు వ్యాపారులు, వృద్ధులకు గొడుగులు, మజ్జిగ బాటిళ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో భజన మండలి కన్వీనర్ రమేష్‌బాబు, సభ్యులు రాజబాబు, శివరామ కృష్ణంరాజు, అప్పారావు, లక్ష్మీపతిరాజు, కృష్ణవర్మ, సుధ, దివ్య, బంగారమ్మ తదితరులు పాల్గొన్నారు.

సాగులో భూసార పరీక్షలు కీలకం

వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఉమాప్రసాద్


రాజుపేటలో మట్టి నమునాలు సేకరిస్తున్న వ్యవసాయాధికారులు, సిబ్బంది

కోటవురట్ల, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): పంటల సాగులో భూసార పరీక్షలు కీలకమని వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కె ఉమాప్రసాద్, ఏవో సరోజని అన్నారు. గురువారం రాజుపేట గ్రామంలో వ్యవసాయాధికారులు భూసార పరీక్షల కోసం మట్టి నమునాలు సేకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమిలో సారం ఎంత ఉందో పరీక్షల ద్వారా నిర్ధారణ చేయవచ్చునన్నారు. నేలలో సూక్ష్మ పోషకాలు ఏ మోతాదులో ఉన్నాయో పరీక్షల ద్వారా తెలుస్తాయన్నారు. భూసారాన్ని నిర్ధారించి ఏ పంటలు సాగు చేస్తే మంచి దిగుబడులు పొందవచ్చునని రైతులకు తెలియజేస్తామన్నారు. రసాయన ఎరువుల వాడకంలో సమతుల్యతను పాటిస్తే ఎటువంటి ఇబ్బందులు ఉండవన్నారు. మండలంలో 990 మట్టి నమునాలను సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. కార్యక్రమంలో బీసీటీ శాస్త్రవేతలు శైలజ, శ్రీహరిప్రసాద్ నాగేంద్ర పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీల్లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

అచ్యుతాపురం, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ట్రిపుల్ ఐటీల్లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ఎంఈవో సీకే దేవరాయలు తెలిపారు. పదో తరగతి విద్యార్థులు ఈనెల 27వ తేదీ నుంచి దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ట్రిపుల్ ఐటీలు నూజివీడు, ఇడుపులపాయ, ఒంగోలు, శ్రీకాకుళం క్యాంపస్‌ల్లో ఆరేళ్ల బీటెక్ ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల అయ్యిందన్నారు. ఈనెల 27 ఉదయం పది నుంచి మే నెల 20వ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తారని ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఆర్‌జీయుకెటి.ఇన్ వెబ్‌సైట్‌ని చూడాలని ఆయన తెలిపారు.

ఘనంగా నూకమాంబ పండగ

అచ్యుతాపురం, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నునపర్తిలో నూకమాంబ అమ్మవారి పండగ గురువారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంచాయతీ పరిధిలోని గ్రామాలతోపాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి కూడా భక్తులు వచ్చి పసుపు, కుంకుమ, చీర, జాకెట్టు, గాజులు ఇచ్చి మొక్కుబడులు తీర్చుకున్నారు. మధ్యాహ్నం అన్నసమారాధన జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకుడు రెడ్డి నగేష్, గొంప నరసింహనాయుడు, రెడ్డి శ్రీను, పితాన సతీష్, రెడ్డి అప్పారావు, అల్లు నరసింహమూర్తి, లాలం రమణ బాబు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సాయిబాబా ఆరాధన దినోత్సవం

మునగపాక, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): మండలంలో తిమ్మరాజుపేటలో పుట్టపర్తి సత్యసాయిబాబా ఆరాదన దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఉదయం భక్తులు పురవీధుల్లో నగర సంకీర్తన చేశారు. ఆలయ ఆవరణలో అన్నమయ్య కీర్తనలు ఆలపించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అన్నసమారాధన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో పూజలు నిర్వహించారు.

కమిటీ సభ్యులు క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించాలి

- బాలల రక్షణ, సంక్షేమ కమిటీ జిల్లా సభ్యురాలు రమ్య



పాటిపల్లి సచివాలయంలో మాట్లాడుతున్న రమ్య

మునగపాక, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): గ్రామస్థాయిలో ఏర్పాటైన కమిటీ సభ్యులు క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని బాలల రక్షణ, సంక్షేమ కమిటీ జిల్లా సభ్యురాలు కేఎల్‌వీ.రమ్య పిలుపునిచ్చారు. మండలంలో పాటిపల్లి, నారాయుడుపాలెం గ్రామాల్లో గురువారం గ్రామ బాలల రక్షణ కమిటీలను వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు బాల్య వివాహాలను అడ్డుకోవాలన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆయా సచివాలయాల కార్యదర్శిలు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు ఆడారి త్రిమూర్తులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు బకాయిలు చెల్లించాలి

ఎస్.రాయవరం, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొత్త రేవుపోలవరం గ్రామానికి చెందిన ఉపాధి కూలీలకు బకాయిలను వెంటనే చెల్లించాలని ఆ గ్రామ వైసీపీ నేత ఎరిపల్లి జగన్నాథం డిమాండ్ చేశారు. గురువారం పిట్లపాలెం గ్రామ సమీపంలో ఉన్న చెరువులో పనులు చేస్తున్న ఉపాధి కూలీలకు డ్రింక్‌లను ఆయన అందజేశారు. ఈసందర్భంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జగన్నాథం మాట్లాడుతూ.. ఉపాధి కూలీలకు బకాయిలు చెల్లించకపోతే వారు ఎలా బతుకుతారని ప్రశ్నించారు. కార్యక్రమంలో నాయకులు ఎ.దేవుడు, చేపల నరహరి కృష్ణ, చెల్లూరి జగన్, ఖైలపల్లి అప్పలరాజు, చెల్లూరి నూకరాజు, కాశి, ముసలి, దుర్గా, నూకరాజు, శ్రీను పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం


తిమ్మాపురంలో రోడ్డు పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ సత్యనారాయణ

ఎస్.రాయవరం, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): తిమ్మాపురం మేజర్ పంచాయతీలోని దళిత కాలనీ నుంచి శ్మశాన వాటికకు సీసీ రోడ్డు పనులను సర్పంచ్ కర్రి సత్యనారాయణ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.4 లక్షలతో సీసీ రోడ్డును నిర్మిస్తున్నామన్నారు. కార్యక్రమంలో యు. అప్పారావు, తాతపూడి అప్పారావు పాల్గొన్నారు.

ఏడు గ్రామాల్లో శ్రీరామరక్ష రథయాత్ర

రాంబిల్లి, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొత్తపట్నం, యాతకొత్తపట్నం, వాడనర్సాపురం, గోవిందపాలెం, కొత్త పేట, చినకవలాపల్లి, కొప్పుగొండుపాలెం గ్రామాల్లో గురువారం శ్రీరామ రక్ష రథయాత్ర సాగింది. ఈ సందర్భంగా రామ నామంతో ఆయా గ్రామాలు మార్మోగాయి. భక్తులు బాలరాముని దర్శించి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎలమంచిలి మున్సిపల్ చైర్‌పర్సన్ పి.రమాకుమారి, పలువురు పెద్దలు కలిదిండి శివాజీబహదూర్, దాట్లవర్మ, బోరవెల్లి ప్రసాద్, ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, పప్పు ఈశ్వరరావు, భక్తులు పాల్గొన్నారు.

పాడి రైతుల సంక్షేమమే హెరిటేజ్ ధ్యేయం

రాంబిల్లి, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): పాడిరైతు సంక్షేమమే హెరిటేజ్ డెయిరీ ధ్యేయమని డెయిరీ మేనేజర్ కూండ్రపు శేషు అన్నారు. గురువారం రాజుకోడూరులో జరిగిన హెరిటేజ్ డెయిరీ పాడి రైతుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాడి రైతులు నాణ్యమైన పాలు పోసి డెయిరీ అభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ సందర్భంగా డెయిరీకి అధిక పాలు సరఫరా చేస్తున్న పలువురు పాడి రైతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ సీహెచ్ రాము, పాడి రైతులు పాల్గొన్నారు.

దుర్గమాంబకు ఎమ్మెల్యే విజయకుమార్ పూజలు


దుర్గమాంబను దర్శించుకున్న ఎమ్మెల్యే విజయకుమార్

మునగపాక, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): మండలంలో వెంకటాపురంలో దుర్గమాంబ అమ్మవారిని ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయకుమార్‌ను ఉత్సవ కమిటీ చైర్మన్ సుందరపు వెంకట కనకఅప్పారావు, జనసేన పార్టీ వీర మహిళ సుందరపు ధనలక్ష్మి శాలువాలతో సత్కరించారు. ఆయన వెంట ఎంపీపీ మళ్ల జయమ్మ, టీడీపీ, జనసేన మండల అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు, టెక్కలి పరశురాం, ఎంపీడీవో ఎం.ఉషారాణి, తహసీల్దార్ ఆది ఉమామహేశ్వరరావు తదితరులు ఉన్నారు.

8న అయ్యప్పస్వామి విగ్రహం పునః ప్రతిష్ఠ

▸▸ కరపత్రాలను ఆవిష్కరించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు, తదితరులు

నర్సీపట్నం, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియాన్ని ఆనుకొని ఉన్న అయ్యప్ప ఆలయంలో స్వామి విగ్రహం, యంత్ర పునః ప్రతిష్ఠా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ సన్నాహాలు చేస్తోంది. ఇందుకు సంబంధించిన కరపత్రాలను గురువారం స్పీకర్ అయ్యన్నపాత్రుడు చేతుల మీదుగా ఇక్కడ ఆవిష్కరించారు. ఇక్కడి అయ్యప్ప స్వామి ఆలయంలో విగ్రహం పాతబడిపోవడంతో కొత్త విగ్రహం ఏర్పాటుకు కమిటీ నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా విగ్రహం పునః ప్రతిష్ఠా కార్యక్రమాన్ని వచ్చే నెల ఆరు, ఏడు, ఎనిమిది తేదీల్లో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపడుతున్నారు. ఈ మూడు రోజులు ప్రత్యేక పూజలు, హోమాలు వంటివి జరపనున్నారు. మే 8వ తేదీ ఉదయం 6.54 గంటలకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు చేతులు మీదుగా స్వామివారి విగ్రహాన్ని పునః ప్రతిష్ఠించనున్నారు. ఆ రోజు మధ్యాహ్నం భారీ అన్న సమారాధన నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు బొంతు రమేశ్, లంక ప్రసాద్, నీటికొండ గోవింద్, పద్మనాభుని శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఇష్టంగా చదివితే ఉజ్వల భవిష్యత్తు

▸▸ విద్యార్థులకు డీఎస్పీ శ్రీనివాసరావు సూచన



డీఎస్పీ శ్రీనివాసరావు చేతుల మీదుగా పట్టాలు అందుకున్న విద్యార్థులు

నర్సీపట్నం, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి) : ఇక్కడి వెంకునాయుడుపేట ఎంపీపీ పాఠశాల 73వ వార్షికోత్సవాన్ని బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. పీఆర్ టీయూ జిల్లా అధ్యక్షుడు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డీజీనాథ్ ఆధ్వ ర్యంలో జరిగిన ఈ వేడకలకు నర్సీపట్నం డీఎస్పీ శ్రీనివాసరావు ముఖ్య అతి థిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని తాను ఈ స్థాయికి చేరుకున్నానన్నారు. ప్రతి విద్యార్థి చక్కగా విద్యనభ్యసించి ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఎంఈవోలు తలుపులు, నాగేంద్ర మాట్లాడుతూ కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా ఏటా ఇక్కడి ఎంపీపీ స్కూల్ వార్షికోత్సవాన్ని నిర్వహిస్తుండడం గొప్ప విశేషమన్నారు. అనంతరం ఐదు నుంచి ఆరో తరగతిలోకి ప్రవేశిస్తున్న ఇరవై మంది విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించి డీఎస్పీ చేతుల మీదుగా పట్టాలు పంపిణీ చేశారు. చివరిగా విద్యార్థులు సినిమా పాటలకు డ్యాన్సులు, సాంప్రదాయ నృత్యాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పెదిరెడ్ల దివ్య, మాజీ కౌన్సిలర్ దన్నిన రాంబాబులతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మండు వేసవిలో మూగ జీవాలకు తాగునీరు

▸▸ ఉపాధి హామీ నిధులతో గ్రామాల్లో నీటి తొట్టెల నిర్మాణం

▸▸ నర్సీపట్నం, గొలుగొండ మండలాల్లో 71 సిద్ధం

▸▸ వచ్చే నెల ఒకటో తేదీని ప్రారంభించనున్న అధికారులు

నర్సీపట్నం, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): మండు వేసవిలో మూగజీవాల దాహార్తిని తీర్చేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా నీటి తొట్టెల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. పశు సంవర్థక శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులను ఇందుకోసం వెచ్చిస్తున్నారు. ఇందులో భాగంగా గొలుగొండ మండలంలో 50, నర్సీపట్నం మండలంలో 21 కుండీలు నిర్మాణం చేపట్టారు. ఒక్కొక్కదానికి రూ.35 వేలు ఖర్చు చేస్తున్నారు. ఎక్కువగా పశువులు సంచరించే ప్రాంతాలు, పాలు సేకరణ కేంద్రాలు, నీటి సదుపాయం ఉన్న చోట వీటి నిర్మాణం జరుగుతోంది. ఈ నెలాఖరులోగా మిగిలిన పనులను పూర్తిచేసి, వచ్చే నెల ఒకటో తేదీన అందుబాటులోకి తీసుకు వస్తామని పశు సంవర్థక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డబ్ల్యూ రాంబాబు తెలిపారు. ఆ తర్వాత నీటి కుండీల నిర్వహణ పంచాయతీ కార్యదర్శులు చూసుకోవల్సి ఉంటుందని వివరించారు.



కొమిర గ్రామంలో నిర్మించిన నీటి తొట్టె

ఆర్టీసీ బస్ స్టేషన్‌లో చలివేంద్రం ప్రారంభం



ప్రయాణికులకు మజ్జి అందిస్తున్న ఎస్ఐ తారకేశ్వరరావు

కృష్ణాదేవిపేట, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి) : గొలుగొండ మండలం కృష్ణాదేవిపేట ఆర్టీసీ బస్ స్టేషన్‌లో గురువారం చలివేంద్రాన్ని ఎస్ఐ వై.తారకేశ్వరరావు ప్రారంభించారు. సత్యసాయి భజన మండలి సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటైంది. ఈ కార్యక్రమంలో సత్యసాయి భజన మండలి సభ్యులు పల్లి సత్యనారాయణ, జి.రమణ, గాడి శ్రీను, వాను, నాని, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బిల్లుల కోసం కాంట్రాక్టర్ల ఎదురు చూపులు

నాతవరం, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని వివిధ గ్రామాల్లో గత ఏడాది నవంబరులో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రైనేజీలు, తారు రోడ్డు పనులకు సంబంధించి బిల్లులు మంజూరు కాకపోవడంతో ఆయా కాంట్రాక్టర్లు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎన్ఆర్‌జీఎస్, పంచాయతీ రాజ్ నిధులు వస్తాయని భావించి పలువురు అప్పులు చేసి గ్రామాల్లో ఈ నిర్మాణ పనులు చేపట్టారు. నిధులు మంజూరు కాకపోవడంతో ఇబ్బందుల్లో చిక్కుకున్నారు.

'మత్స్యకారులకు త్వరలో వలలు, బోట్లు పంపిణీ'



మత్స్యకారులతో మాట్లాడుతున్న నాబార్డు అధికారులు

గొలుగొండ, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి) : తాండవ రిజర్వాయర్‌లో చేపల వేట సాగిస్తున్న మత్స్యకారులకు త్వరలో వలలు, బోట్లు పంపిణీ చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్టు నాబార్డు లీడ్ బ్యాంకు మేనేజర్ సుమిత్ కుమార్ తెలిపారు. తాండవ రిజర్వాయర్‌లో చేపల వేట సాగిస్తున్న మండలంలోని పొగచెట్లపాలెం, సాలికమల్లవరం, వెంకటాపురం గ్రామాల్లో ఆయన మత్స్యకారులతో గురువారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాబార్డు నుంచి రాయితీపై బోట్లు, మోపెడ్‌లు, వలలు పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు చైతన్యనాయుడు, మాకిరెడ్డి వరహాల బాబు తదితరులు పాల్గొన్నారు.

ఎండలతో అల్లాడుతున్న జనం

కృష్ణాదేవిపేట, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి) : వేసవి ఆరంభం నుంచే ఈ ఏడాది ఎండలు మండిపోతున్నాయి. ఉదయం తొమ్మిది గంటల నుంచి భానుడు భగభగ మండుతున్నాడు. ఇంట్లోని వారు బయటకు రావాలంటేనే హడలిపోతున్నారు. ఇక మధ్యాహ్నం వేళ పరిస్థితి మరీ దారుణంగా ఉంటోంది. వివిధ పనులపై వెళ్లేవారు తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఒంటిగంట ప్రాంతంలో గురువారం గొలుగొండ, ఏఎల్‌పురం, పాతకృష్ణాదేవిపేట, చోద్యం, ఏఎల్ పురం, లింగంపేట తదితర గ్రామాల్లో ప్రధాన రహదారులు బోసిపోయి కనిపించారు. సాయంత్రం ఐదు గంటల వరకు వేడి వాతావరణం కొనసాగింది.

ఉపాధి పనులు పక్కాగా నిర్వహణకు చర్యలు

▸▸ రోజ్‌గార్ దివస్ పేరిట ప్రతి వారం సమావేశాలు : ఏపీవో కొండాజీ

నాతవరం, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి) : వేతనదారుల సమస్యలు తెలుసుకునేందుకు, బినామీ మస్తర్లు లేకుండా చూసేందుకు ప్రతి వారం రోజ్‌గార్ దివస్ పేరిట సమావేశాలు నిర్వహిస్తున్నట్టు ఉపాధి హామీ పథకం ఏపీవో కొండాజీ తెలిపారు. మండలంలోని ఎంబీ పట్నంలో గ్రామ పెద్దలు, మేట్‌లు, వేతనదారులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీస వేతనం రూ.307లు వచ్చేలా పని చేయాలని కూలీలకు సూచించారు. వడగాల్పుల బారిన పడకుండా తెల్లవారు సరికి పనిలోకి వెళ్లాలని కూలీలకు సూచించారు. అలాగే ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన, ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్‌లు కలిసి వేతనదారులను భాగస్వాములు చేయాలన్నారు. ఇందుకు సంబంధించిన దరఖాస్తులు తీసుకుని మే ఒకటో తేదీ నాటికి బ్యాంకులకు సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పల్లి బాపన్ననాయుడు, ఉపాధి హామీ పథకం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



వేతనదారుల సమావేశంలో మాట్లాడుతున్న ఏపీవో కొండాజీ

పప్పుశెట్టిపాలెం వీఆర్‌పీ నూకరాజుకు ఉత్తమ అవార్డు



అవార్డు అందుకుంటున్న నూకరాజు

గొలుగొండ, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి) : ఉత్తమ వీఆర్‌పీగా పప్పుశెట్టిపా లెంలో పనిచేస్తున్న నూక రాజును ప్రభుత్వం ఎంపిక చేసింది. ఇందులో భాగంగా పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రం అనకాపల్లిలో గురువారం ఉపాధి హామీ పథకం ప్రాజెక్టు డైరెక్టర్ ఈ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా నూకరాజును మండల ఉపాధి హామీ సిబ్బంది అభినందించారు.

నేడు ధారమఠం ఆలయ భూములు సాగుకు వేలం

గొలుగొండ, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పాతమల్లంపేటలో గల ఉమాధారమల్లేశ్వర స్వామి ఆలయ భూములు రెండేళ్ల పాటు సాగుకు శుక్రవారం వేలం పాట నిర్వహించనున్నామని ఆలయ ఈవో తేజ తెలిపారు. పాతమల్లంపేట గ్రామ రెవెన్యూలో గల 24 ఎకరాల భూమిని సాగుకు పాతమల్లంపేట సచివాలయం వద్ద వేలం ప్రక్రియను నిర్వహిస్తామన్నారు. ఔత్సాహిక రైతులు హాజరు కావాల్సిందిగా ఆయన కోరారు.

చురుగ్గా తాగునీటి పైప్‌లైన్ల పనులు



తాగునీటి పనులను పరిశీలిస్తున్న ఈవో బాలదొర

మాకవరపాలెం, ఏప్రిల్ 24 : మండల కేంద్రం మాకవరపాలెంలో తాగునీటి పైప్‌లైన్ల ఏర్పాటు పనులు చురుగ్గా సాగుతున్నాయి. కొత్తవీధిలో ఇటీవల కాలువ తవ్వకాల సందర్భంగా పైప్‌లైన్లు పూర్తిగా పగిలిపోయాయి. దీంతో నాటి నుంచి నీటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గుర్తించిన అధికారులు స్పందించి కొత్తగా పైప్‌లైన్లు వేసి అక్కడి ప్రజలకు తాగునీటిని అందించేందుకు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా పంచాయతీ ఈవో బాలదొర ఈ పనులను బుధవారం ప్రారంభించారు. దీంతో చకచకా పైప్‌లైన్ల ఏర్పాటు పనులు సాగుతున్నాయి.

ఉగ్ర దాడిపై జన సైనికుల నిరసన




చోడవరం:ఉగ్రదాడిలో మృతులకు సంతాపం తెలుపుతున్న జనసేన నేతలు

చోడవరం, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): కశ్మీర్‌లో ఉగ్రదాడిని నిరసిస్తూ గురువారం జనసైనికులు స్థానిక పార్టీ కార్యాలయం వద్ద సంతాప సభ నిర్వహించారు. ఉగ్రవాదులు అమాయక పౌరులను పొట్టన పెట్టుకోవడాన్ని జనసేన ఇన్‌చార్జి పీవీ ఎస్ ఎన్ రాజు తీవ్రంగా ఖండించారు. ఉగ్రవాదాన్ని ఉక్కుపాదంతో అణచివేయడానికి ప్రధానమంత్రి మోదీ గట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ప్రాణాలో కోల్పోయిన వారికి సంతాపం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని జనసేన నాయకులు పాల్గొన్నారు.

కె.కోటపాడు: కశ్మీర్ లో ఉగ్రదాడి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని బీజేపీ మండల అధ్యక్షురాలు పైలా అమ్మాజీ కోరారు. కె. కోటపాడులో తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు గురువారం సాయంత్రం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గోపి, నాగేశ్వరరావు, సూరిశెట్టి ఉమా మహేశ్వరరావు, చుక్క మూర్తి, గంగునాయుడు, శివ, బాల, పలువురు యువకులు పాల్గొన్నారు.

జాతీయ స్పెషల్ ఒలింపిక్ క్రీడా పోటీలకు ఎంపిక



బాల సరస్వతికి మెడల్, సర్టిఫికెట్ అందిస్తున్న అధికారులు

రావికమతం, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): జాతీయ స్పెషల్ ఒలింపిక్ భారత్ క్రీడా పోటీలకు మండలంలో కేబీపీ అగ్రహారానికి చెందిన నక్కారాజు బాల సరస్వతి (మానసిక దివ్యాంగురాలు) ఎంపికైనట్టు ప్రత్యేక ఉపాధ్యాయుడు బి. మహాలక్ష్మినాయుడు గురువారం తెలిపారు. ఈ నెల 21నుంచి 23 వరకు విజయవాడ హీల్ పారడైజ్ స్కూల్, తోటపల్లిలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో 14 మంది దివ్యాంగులు పాల్గొనగా, వీరిలో బాల సరస్వతి ఒక్కరన్నారు. బోసి క్రీడా పోటీల్లో ఆమె ద్వితీయ స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్, సర్టిఫికెట్ పొందింది. ఈ స్థితిలో జూలై 24న చత్తీస్‌గఢ్‌లో జరిగే జాతీయ స్పెషల్ ఒలింపిక్ పోటీల్లో బాల సరస్వతి పాల్గొననున్నట్టు మహాలక్ష్మినాయుడు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

దేవరాపల్లి, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెద నందిపల్లి ఫీడర్‌లో నిర్వహణ పనులు చేపడుతున్నందున శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు ట్రాన్స్‌కో ఏఈఈ కర్రి శంకరరావు గురువారం తెలిపారు. పెదనందిపల్లి, చిననందిపల్లి, చేనులపాలెం, నాగయ్యపేట, కాశీపురం, తామరబ్బ, చింతలపూడి పంచాయతీల్లోని వినియోగదారులు సహకరించాలని కోరారు.

'ఎంపీడీవోల పదోన్నతి కోటాలో అన్యాయం'

కె. కోటపాడు, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ఉత్తర్వుల్లో పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల్లో సూపరింటెండెంట్ల పదోన్నతి కోటాలో అన్యా యం జరిగిందని స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఉద్యోగులు ఆవేదన వ్యక్తంచేశారు. ఈమేరకు గురువారం కార్యాలయంలో నల్లరిబ్బన్లతో విధులకు హాజరైన నిరసన చేపట్టారు. సూపరింటెండెంట్ అప్పలరాజు మాట్లాడుతూ నూతన సంస్కరణలో భాగంగా అన్ని పదోన్నతుల ద్వారా భర్తీకి నిర్ణయించినందున జిల్లా పరిషత్, మండల పరిషత్‌లో పనిచేస్తున్న మినిస్టర్ సిబ్బందికి తీరని నష్టం జరుగుతుందన్నారు.

గ్రామాల అభివృద్ధికి ముందుకురావాలి

▸▸ చీడికాడ మండల సమావేశంలో ఎంపీపీ జయమ్మ



పదో తరగతి విద్యార్థులను సన్మానిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

చీడికాడ, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): గ్రామాల అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని స్థానిక ఎంపీపీ జయమ్మ కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో మండల సమావేశం గురువారం నిర్వహించారు. ఎంపీడీవో వి.హేమసుందర్రావు ముందుగా మాట్లాడుతూ, గత డిసెంబరు నుంచి భర్త మృతిచెందిన వితంతువులకు ప్రభుత్వం పింఛన్లు మంజూరు చేసినట్టు చెప్పారు. అలాగే, ఎంఈవోలు కె.బొంజుబాబు, వి.వి.రమణ మాట్లాడుతూ, ఏడాది పదో తరగతిఫలితాల్లో మండలంలో 96శాతం ఉత్తీర్ణత సాధించినట్టు చెప్పారు. అందులో 590మార్కులతో కోనాం విద్యార్థిని మొదటి స్థానం, 2, 3 స్థానాలు చీడికాడ కేజీబీవీ ఎం.మౌనిక 582, మంచాల మోడల్‌స్కూల్ నుంచి ఎస్.యశస్విని 572 మార్కులతో నిలిచారన్నారు. ఈ విద్యార్థులను ఎంపీపీ, ఎంపీడీవో, తహసీల్దార్, ప్రజాప్రతినిధుల సన్మానించారు. దండిసురవరం, దిబ్బపాలెం యూపీ స్కూల్స్ హైస్కూల్స్ అప్‌గ్రేడ్ చేసినట్టు వివరించారు. రానున్న విద్యా సంవత్సరంనుంచి తరగతులు ప్రారంభిస్తామని ఎంఈవోలు వివరించారు. ఉద్యాన శాఖ అధికారులు పండ్లతోటలపై మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కల్పించుకుని ఎంపీడీవో కార్యాలయానికి వారానికి ఒకసారైన రావాలని, లేకుంటే కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తానన్నారు. ట్రాన్స్‌కో ఏ ఏఈ నమ్మి వెంకటరావు మాట్లాడుతుండగా.. ఎంపీపీ కల్పించుకుని అప్పలరాజుపురంలో పశువుల పాకలకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని ఎన్నిమార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని ఆయనను నిలదీశారు. విద్యుత్ సమస్యలపై అర్జునగిరి లైన్‌మెన్ సక్రమంగా పట్టించుకోలేదని పలువురు ఏఈదృష్టికి తీసుకువచ్చారు. బి.సింగవరం సర్పంచ్ సన్యాసినాయుడు మాట్లాడుతూ, చెల్లమ్మపేరంటాలుకు సంబంధించి 27 సెం ట్లు స్థలంలో అక్రమ నిర్మాణాలు అడ్డుకోవాలని కోరారు. తహసీల్దార్ కిశోర్‌లింకన్ దీనిపై విచారణ చేపట్టాలని ఇన్‌చార్జి ఈవోపీఆర్‌డీ పట్నాల గోపిని ఆదేశించారు. అప్పలరాజుపురంలో రైతులకు ఉపయోగపడేలా ఉపాధి పనులు చేపట్టాలని సర్పంచ్ చుక్క అప్పలనాయుడు కోరారు. ఏపీవో అల్లు గంగునాయుడు, వైస్ఎంపీపీ కిముడు చిన్నమ్మలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి సదస్సులో నాగయ్యపేట సర్పంచ్



విజయవాడలో జరిగిన పంచాయతీరాజ్ దినోత్సవంలో మాట్లాడుతున్న సర్పంచ్ పుష్ప

దేవరాపల్లి, ఏప్రిల్ 23, (ఆంధ్రజ్యోతి): జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా మంగళగిరిలో నిర్వహించిన వేడుకల్లో నాగయ్యపేట సర్పంచ్ కర్రి పుష్ప పాల్గొని ప్రసంగించారు. ఈ పంచాయతీలకు కావాల్సిన సేవలు, మౌ లిక సదుపాయాలపై మాట్లాడినట్లు ఆమె తెలిపారు. ఈవేడుకల్లో పాల్గొనేందుకు ఎంపిక చేసిన ఎమ్మెల్యే సత్యనారాయణమూర్తికి ఈసందర్భంగా కృతజ్ఞతలు ఆమె తెలిపారు.

చింతపండుకు గిట్టుబాటు ధర

చీడికాడ, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): మండలంలోని కోనాం సంతకు గురువారం వచ్చిన చింతపండు హాట్‌కేక్‌లా అమ్ముడుపోయింది. ఈ వారం తక్కువ రావడంతో వ్యాపారులు పోటీ పడి కొనుగోలు చేశారు. గత వారం ముందు రోజు వర్షం పడటంతో 20కిలోల చింతపండు రూ.800లు నుంచి రూ.900కు గిరిజనులు అమ్మకాలు చేయగా, ఈ వారం అదే చింతపండు రూ.1600లు నుంచి రూ.1800లు వరకు వి క్రయించారు.

పంచాయతీరాజ్ దినోత్సవం

మాడుగుల రూరల్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని గురువారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ తాళ్లపురెడ్డి రాజారామ్, ఎంపీడీఓ కొంకి అప్పారావుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు నివాళులర్పించారు. అనంతరం పంచాయతీరాజ్ చట్టంతో పంచాయతీలకు దాఖలుపడిన 29 అంశాలను సర్పంచ్‌లు, ఎంపీటీసీ లకు వివరించారు. సూపరింటెండెంట్ గోపాలరావు, సురేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

చోడవరం: స్థానిక పంచాయతీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఈవో పీఆర్‌డీ మహేశ్ పంచాయతీరాజ్ దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండి నూ కరత్నం, ఈవో నారాయణరావు, వార్డు సభ్యులు తానవరపు శ్రీనివాసరావు, జనసేన నాయకులు గూనూరు మూలినాయుడు పాల్గొన్నారు.

'టీడీపీలో కష్టపడిన వారికి గుర్తింపు'

చీడికాడ, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): టీడీపీ కోసం కష్టపడి పనిచేసిన వారిని పార్టీ గుర్తిస్తుందని టీడీపీ మండల ఎన్నికల కమిటీ సభ్యులు రెడ్డి సన్యాసినాయుడు, పేరపు కొం డబాబు అన్నారు. మండలంలో ఖండివరంలో గ్రామకమిటీ సమావేశం గురువారం ం జరిగింది. కమిటీ అధ్యక్షునిగా బండారు దయాకర్, కార్యదర్శిగా డోకల అప్పలనాయుడు, ఉపాధ్యక్షుడిగా శీరంరెడ్డి బుజ్జిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసమావేశంలో కమిటీ సభ్యులు కుచ్చు కళావతి, పోతల రమణమ్మ, పి.సత్యవతి, సర్పంచ్ శీరంరెడ్డి లక్ష్మి, ఎస్‌వీఎస్.నాయుడు పాల్గొన్నారు.

భీమవరంలో భూ సమస్య పరిష్కరించాలని వినతి



తహసీల్దార్‌కి వినతిపత్రం ఇస్తున్న రైతులు

బుచ్చెయ్యపేట, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): మండల పరిధి ఆర్.భీమవరంలో సర్వే నంబరు 173లోని 67ఎకరాల భూమికి సంబంధించి పలు వివాదాలపై సదరు రైతులు గురువారం తహసీల్దార్ ఎం.లక్ష్మికి వినతిపత్రం అం దజేశారు. గతంలో సదరు సర్వే నంబర్‌లో బి.ఫారం పొందిన తమకు భూమిని అప్పగించాలని బొడ్డేడ స న్యాసిరావు, అప్పారావు, సత్యవతి, వెలంకాయల నాగరాజు, సత్యారావు, మండపాక శ్రీను, కవల సతీశ్, రాయి శ్రీను, వెలంకాయల వెంకటరమణ, మండపాక నాగేశ్వరరావు, శ్రీను, రాయుడు పత్రాలను సమర్పించారు. తమ భూముల్లో ఆక్రమణలు తొలగించాలని కోరారు. అలాగే సర్వే221లో 40ఎకరాల ప్రభుత్వ భూమిలో ఆ క్రమణల దారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ, సాగు రైతు లకు తగు న్యాయం చేస్తామని తెలిపారు.

సమగ్ర భూసర్వేని సద్వినియోగం చేసుకోండి

మండలంలో గురువారం కందిపూడిలో తహసీల్దార్ ఎం.లక్ష్మి ఆధ్వర్యంలో సమగ్ర భూ సర్వేపై ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, సమగ్ర భూసర్వేను రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రీ సర్వే అనంతరం కచ్చితమైన కొలతలతో రైతులకు ఉచిత పాస్‌పుస్తకాలు అంద జేస్తామన్నారు.

మోదకొండమ్మను దర్శించుకున్న జేసీ



అమ్మవారి మెమొంటో అందుకుంటున్న జేసీ జాహ్నవి

మాడుగుల రూరల్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): ఉత్త రాంధ్ర ఆరాధ్యదేవత మాడుగుల మోదకొండమ్మ అమ్మవారిని అనకాపల్లి జాయింట్ కలెక్టర్ జాహ్నవి గురువారం ద ర్శించుకున్నారు. ఆమె మండలంలోని కేజే పురం, కామకూటం గ్రామాల్లో రీసర్వే ప్రక్రియను పరిశీలనకు వచ్చారు. రీ సర్వేలో ఎటువంటి అవకతవకలు లేకుండా జాగ్రత్త వ హించాలని ఈ సందర్భంగా సూచించారు. అనంతరం మాడుగుల విచ్చేసి మో దకొండమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ ఛైర్మన్ పుప్పాల అప్పలరాజు కుమారుడు పుప్పాల రమేశ్ అమ్మవారి మెమొంటోను జేసీకి అందజేశారు. అమ్మవారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా జేసీ అన్నారు. ఈమె వెంట తహసీల్దారు రమాదేవి ఉన్నారు.

నీలగిరి తోటలు దగ్ధం

రావికమతం, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని టి.అర్జాపురం శాస్త్రిగారి మామిడి తోటకు సమీపంలో గురువారం మధ్యాహ్నం జరిగిన అగ్ని ప్రమాదంలో రైతు మడగల అర్జున (ఫాల్గుణ)కు చెందిన ఐదున్నర ఎకరాల్లో నీలగిరి తోటలు దగ్ధమయ్యాయి. విశాఖకు చెందిన వ్యక్తి నుంచి భూమిని కౌలుకు తీసుకుని నీలగిరి తోటను అర్జున(ఫాల్గుణ) సాగు చేస్తున్నారు. రావికమతం అగ్ని మాపక కేంద్రానికి సమాచారమిచ్చినా సకాలంలో అగ్నిమాపక సిబ్బంది రాలేదని రైతు అర్జున ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో రూ.10లక్షల మేర ఆస్తి నష్టం వాటిల్లినట్టు తెలిపారు.

బెట్టింగ్ కేసులో ఏయూ ఉద్యోగులు..!

ఎండాడ (విశాఖపట్నం), ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): ఆంధ్ర విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న ఇద్దరు ఉద్యోగులపై సైబర్ క్రైమ్ పోలీసులు బెట్టింగ్ కేసు నమోదు చేసినట్టు తెలిసింది. నగరంలో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న ముఠాలో వీరిద్దరూ కీలకంగా వ్యవహరించినట్టు పోలీసులు నిర్ధారించినట్టు సమాచారం. ఈ ముఠాపై నిఘా పెట్టి, తాజాగా నలుగురిని అరెస్టు చేసినట్టు తెలిసింది. వారిలో ఒక ఏయూ ఉద్యోగి ఉన్నారని, మరో ఉద్యోగి పరారీలో ఉన్నారని తెలిసింది. ఇదిలావుండగా ఆన్‌లైన్ బెట్టింగ్ కేసుకు సంబంధించి ఇప్పటికే శివాజీపాలేనికి చెందిన తోనంగి శ్రీనివాసరావు, ఇసుకతోటకు చెందిన ముప్పల మధు, పెదవాల్తేరు ఆదర్శనగర్‌కు చెందిన యెంపల్లా రాజేశ్, ముడసర్లోవకు చెందిన కాసారపు చిన్నారావు, మధురవాడకు చెందిన చిట్టజల్లు బ్రహ్మాజీలపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. వీరిలో మధు మినహా (పరారీలో ఉన్నాడు) మిగిలిన వారిని అరెస్టు చేసినట్టు తెలిసింది. కేసు వివరాలను సైబర్ క్రైమ్ పోలీసులు గోప్యంగా ఉంచడం పలు అనుమానాలకు తావిస్తోంది.



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ, ఎంపీపీ అనుషదేవి



హనుమాన్ జంక్షన్‌లో మోహరించిన పోలీసులు, అధికారులు

ముత్యాలమ్మ జాతర ప్రారంభం

» ఆలయంలో అమ్మవారికి పూజలు

చింతపల్లి, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): మన్యం ప్రజల ఆరాధ్యదైవం స్థానిక ముత్యాలమ్మ జాతరను ఉత్సవ కమిటీ సభ్యులు గురువారం ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి ధూప నైవేద్యాలు సమర్పించారు. అనంతరం అర్చకుడు జగన్, మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు, ఎంపీపీ కోరాబు అనుషదేవి, జడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య ప్రత్యేక పూజలు జరిపించారు. తొలి రోజు కావడంతో ఆలయానికి తక్కువ సంఖ్యలో భక్తులు వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. శుక్రవారం నుంచి అమ్మవారి సంబరం ప్రారంభం కానున్నది. దీంతో భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగే అవకాశం ఉన్నదని ఉత్సవ కమిటీ సభ్యులు చెబుతున్నారు. భక్తులు క్యూలో అమ్మవారిని దర్శించుకునేందుకు బారికెడ్లు ఏర్పాటు చేశారు. డిగ్రీ కళాశాల నుంచి సాయిబాబా ఆలయం, సెయింట్ ఆన్స్ స్కూల్ వరకు విద్యుత్ దీపాల కాంతులు, భారీ సెట్టింగ్‌లు ఆకట్టుకుంటున్నాయి. ఆర్టీసీ మైదానంలో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వర్తకులు పలు రకాల దుకాణాలు ఏర్పాటు చేశారు. సాయంత్రం జడ్పీ పాఠశాల, సబ్‌జైల్, అమ్మవారి ఆలయం వేదికల్లో ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు సందర్శకులను అలరించాయి. ప్రత్యేక పూజల్లో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు దురియా హేమంత్ కుమార్, ప్రధానకార్యదర్శి పసుపులేటి వినాయకరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి పెదిరెడ్ల బేతాళుడు, కమిటీ సభ్యుడు తాటిపాకల రమేశ్ పాల్గొన్నారు.

ప్రత్యేక బందోబస్తు

జాతర పురస్కరించుకుని చింతపల్లిని పోలీసులు గుప్పెట్లోకి తీసుకున్నారు. అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రత్యేక బందోబస్తు కల్పించారు. గురువారం స్థానిక ఏఎస్పీ నవజ్యోతి మిశ్రా పర్యవేక్షణలో 300 పోలీసులు, స్పెషల్ పార్టీ బలగాలు, 20మంది ఎస్ఐలు, పది మంది సీఐలు విధులు నిర్వహిస్తున్నారు. మండల కేంద్రంలో ప్రత్యేక చెక్‌పోస్టులు, సంచార పోలీసు బృందాలను ఏర్పాటు చేశారు. సీపీఐ మావోయిస్టు యాక్షన్ టీం సభ్యులు సంచరించే అవకాశం ఉన్నదని పోలీసులు నిఘాను పెంచారు. ఎక్కడికక్కడ సీసీ కెమెరాల, డ్రోన్ కెమెరాలతో పర్యవేక్షిస్తున్నారు. జనసంచారం అధికరంగానున్న ప్రాంతాల్లో అదనపు బలగాలను ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ నియమావళిని పక్కాగా అమలు చేస్తున్నారు. నాలుగు గంటలు తరువాత భారీ వాహనాలు, ద్విచక్రవాహనాలను చింతపల్లి లోపలకి అనుమతించడంలేదు. డిగ్రీ కళాశాల, ఏపీఆర్ కళాశాల, జడ్పీ అతిథి గృహంలో వాహనాలను నిలిపివేస్తున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీఐ ఎం. వినోద్‌బాబు, కొయ్యూరు, పాడేరు ప్రత్యేక సీఐలు పీవీ రమణ, బాబు, ఎస్ఐలు వెంకట రమణ, వీరబాబు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రభుత్వ శాఖల స్టాళ్లు

జాతరలో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ ప్రభుత్వ స్టాళ్లను ఆర్‌అండ్‌బీ మైదానంలో ఎంపీడీవో యూఎస్‌వీ శ్రీనివాసరావు, సర్పంచ్ దురియా పుష్పలతతో కలిసి ప్రారంభించారు. ప్రాథమిక చికిత్స వైద్య శిబిరం, ఐసీడీఎస్, వ్యవ, పశుసంవర్ధకశాఖ, జీసీసీ, పంచాయతీరాజ్, ఉపాధి, వాసవి స్వచ్ఛంద సేవా సంస్థ స్టాళ్లు ఏర్పాటు చేశారు. గతంతో పోల్చుకుంటే ఈసారి స్టాళ్లు తగ్గాయి. ఈకార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీవో జీవీరమణ, ఏసీడీపీవో రామలక్ష్మి, ఏవో శ్రీనివాసరావు, టీడీపీ మండలాధ్యక్షుడు కిల్లో పూర్ణచంద్రావు, నాయకుడు సోమేశ్, పంచాయతీ గుమస్త అంబేడ్కర్ పాల్గొన్నారు.

ప్రాధాన్యతా క్రమంలో సమస్యల పరిష్కారం

» జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవంలో జేసీ అభిషేక్ గౌడ

హుకుంపేట ఏప్రిల్ 24 ఆంధ్రజ్యోతి: గ్రామ సమస్యలు ప్రాధాన్యతా క్రమమంలో పరిష్కరిస్తామని జాయింట్ కలెక్టర్ ఎంజే అభిషేక్ గౌడ్ తెలిపారు. గురువారం మండలంలోని గడికించుమండ పంచాయతీలో సర్పంచ్ ఈశ్వరమ్మ ఆధ్వర్యంలో జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం నిర్వహించారు. ఇందులో పాల్గొన్న జేసీముందుగా గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 73వ రాజ్యాంగ సవరణను ప్రజలు నాయకులు తెలుసుకోవాలని సూచించారు. గ్రామంలో సమస్యలు ఉంటే గ్రామ తీర్మానం చేయాలన్నారు. సర్పంచ్, కార్యదర్శులు గ్రామ స్థాయిలో తాగునీటి సమస్య, డ్రైనేజీలు, సీసీ రోడ్లు పాఠశాలల్లో సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. అలాఏగ, హుకుంపేటలో ఎంపీపీ రాజుబాబు, వైస్ ఎంపీపీ కొండలరావులు గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. పంచాయితి రాజ్ వ్యవస్థ ద్వారానే గాంధీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యం సాధ్యమన్నారు. కార్య క్రమంలో సీపీఎం నేత టి. కృష్ణారావు, వైసీపీ నేత గండేరు సత్యం తదితరులు పాల్గొన్నారు.

సీలేరు: పంచాయతీ పరిధిలో సేవలను ప్రజలకు చేరువ చేయాలని సీలేరు సర్పంచ్ పి. దుర్గో అన్నారు. జీకేవీధి మండలం సీలేరులో గురువారం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా స్థానిక గ్రామ సచివాలయంలో కార్యదర్శి పరశురామ్ ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. స్థానిక సర్పంచ్ మాట్లాడారు. పంచాయతీరాజ్ శాఖలో పరిపాలనా సౌలభ్యం కోసం గతంలో ఉన్న ఐదెంచెల వ్యవస్థను మూడెంచెలకు కుదించి అందుబాటులోకి తీసుకువచ్చారన్నారు. ఈ సందర్భంగా



గడికించుమండలో గ్రామసభలో మాట్లాడుతున్న జేసీ అభిషేక్ గౌడ

అంగన్‌వాడీ, మహిళా పోలీస్, డ్వాక్రా గ్రూప్ వీవోలు, వైద్య సిబ్బంది పాల్గొని గ్రామాల్లో వారందిస్తున్న సేవలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు పిల్లా సాంబమూర్తి, ఉప సర్పంచ్ కె. వల్లీప్రసాద్, వైద్యాధికారి ఎస్‌కే మస్తాన్‌వల్లీ, పెసా కమిటీ అధ్యక్షుడు మనోజ్‌కుమార్, కూటమి నాయకులు చిటికెల రాము, సన్యాసిరావు, మింది, కాంగ్రెస్ నాయకుడు కారే శ్రీనివాస్, వైసీపీ నాయకుడు బుజ్జి , సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

చింతపల్లి: ప్రజలకు సుపరిపాలనలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేస్తున్నట్టు స్థానిక ఎంపీపీ కోరాబు అనుషదేవి అన్నారు. గురువారం పంచాయతీరాజ్ దినోత్సవంలో ఆమె మాట్లాడారు. తొలుత అధికారులు ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య, స్థానిక సంస్థ ప్రజాప్రతినిధులను ఘనంగా సత్కరించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడారు. 1992లో రాజ్యాంగం 73వ చట్ట సరవణ ద్వారా పంచాయతీరాజ్ వ్యవస్థ ఏర్పడిందన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో యూఎస్‌వీ శ్రీనివాసరావు, ఎంఈవో పీబీవీవీవీ ప్రసాద్, ఏవో శ్రీనివాసరావు, పీఆర్ ఏఈఈ బాలకిశోర్, వైస్‌ఎంపీపీ గోపీనాయక్ శారధ, కోఆప్టెడ్ సభ్యుడు నాజర్‌వల్లి, కూటమినాయకుడు నాగభూషణం, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

డుంబ్రిగుడ: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ప్రేమ్ సాగర్ ఆధ్వర్యాన సమావేశం నిర్వహించారు. అరకు పంచాయతీలో సర్పంచ్ శారద, గసభ పంచాయతీ, కుంద్రుం పంచాయతీ సర్పచుల ఫోరం మండల కంద్రు సర్పంచ్ హరి లబ్ధిదారులకు జన్ మన్ గృహ నిర్మాణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



చింతపల్లిలో మాట్లాడుతున్న ఎంపీపీ అనుషదేవి

'షెడ్యూల్డ్ ప్రాంత పోస్టులకు మినహాయింపు ఇవ్వాలి'

పాడేరురూరల్: రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన మెగా డీఎస్సీ-2025 నోటిఫికేషన్ నుంచి షెడ్యూల్డ్ ప్రాంత ఉపాధ్యాయ పోస్టులకు మినహాయించాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రేగం సూర్యనారాయణ, జిల్లా అధ్యక్షుడు కె.నీలకంఠం ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ఐటీడీఏల పరిధిలో గల ఆశ్రమ, జీపీఎస్ ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలల్లో ఉన్న అన్ని కేటగిరిల ఉపాధ్యాయ పోస్టులను గతం నుంచి స్పెషల్ డీఎస్సీ ద్వారా మాత్రమే భర్తీ చేసే ఆనవాయితీని కొనసాగించాలన్నారు. ప్రస్తుం జీవో 3 అమలులో లేనందున, కూటమి ప్రభుత్వం ప్రత్యామ్నాయ జీవో తెచ్చే వరకు ఐటీడీఏల పరిధిలో గలపోస్టులు భర్తీని వాయిదా వేయాలని వారు కోరారు.

నేడు మూడు మండలాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

పాడేరురూరల్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): పాడేరు డివిజన్‌పరిధి మూడు మండలాల పరిధిలోని విద్యుత్ సబ్ స్టేషన్‌లలో ఫీడర్‌ల మరమ్మతుల నేపథ్యంలో శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఏపీఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏవీఎస్ఎం అప్పారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జి. మాడుగుల సొలభం ఫీడర్ పధి సొలభం, వంతాల, పెదలోచలి, గడుతూరు గ్రామాలకు, అరకు సబ్ స్టేషన్ సుంకరమెట్ట ఫీడర్ పరిధిలోని సొంపి, మరడగడ, సిరగం, సుంకరమెట్ట, కొత్తబల్లుగూడ గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు.ముంచంగిపుట్టు సబ్‌స్టేషన్ పరిధిలోని పెదగూడ, కిలగాడ, బాపనపుట్టు గ్రామాలకు, కొయ్యూరు సెక్షన్‌లోని తోటలూరు, కితలోవ, కొప్పుకొండ, వైఎన్ .పాకలు, బోయుట కొత్తవీధి గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

'ఉపాధి కూలీలకు గిట్టుబాటు కూలి అందించాలి'

అరకులోయ, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): ఉపాధి హమీ పథకం కూలీలకు రోజుకు కూలి రూ. 600 గిట్టుబాటయ్యేలా చూడాలని సీపీఎం మండల కార్యదర్శి కిండంగి రామారావు డిమాండ్ చేశారు. గురువారం మాడగడ పంచాయతీ పరిధిలో పలు గ్రామాలలో ఉపాధి పథకంలో కింద చేపడుతున్న చెరువుపనులను పరిశీంచారు. ఉపాధి కూలీలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రధానంగా పనులను చేపట్టేందుకు అవసరమైన గునపాలు, గమేళాలు, పారలు, పనులు చేపడుతున్నట్టు చోట్ల టెంట్లు, తాగు నీటి, ప్రథమ చికిత్స కిట్లు పంపిణీ చేయాలని కోరారు. పథకం కింద చెక్‌డామ్‌లు, సామాజిక భవనాలు, రచ్చబండలు తదితర నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలన్నారు. అధికశాతం మంది ఉపాధి కూలీలకు కూలిగిట్టుబాటుకాక వలస పోతున్నారన్నారు. ఈ పరిస్థితుల్లో కేం ద్ర, రా ష్ట్ర ప్రభుత్వాలు పునరాలోచించి వేతనదారులకు న్యాయం చేయాలని కోరారు.

పర్యాటకులపై ఉగ్రదాడి అమానుషం



ముంచంగిపుట్టులో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

ముంచంగిపుట్టు, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్ ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేయడం అమానుషమని టీడీపీ, జనసేన నేతలు అన్నారు. ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ గురువారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.దాడిలో మృతి చెందిన పర్యాటకుల ఆత్మశాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ , జనసేన పార్టీ నేతలు లక్ష్మణ్, చిన్నిబాబు, శ్రావణ్ కు మార్, సూర్యనారాయణ, మురళి, సతీష్, నాగేశ్, హరిబందు పాల్గొన్నారు.

కొయ్యూరు: పహల్గామ్ లో ఉగ్రవాదుల దాడికి నిరసనగా కొయ్యూరులో సీపీ ఎం జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్. సూరిబాబు ఆధ్వర్యంలో కొవ్వొత్తుల నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఉగ్రవాదుల దాడిలో అమరులైన 26 మందికి నివాళులర్పించారు.

వృత్తి విద్యా కోర్సుల్లో రాణించాలి



ధ్రువపత్రాలు అందుకున్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): గిరిజన విద్యార్థులు వృత్తి విద్యా కోర్సుల్లో రాణించాలని గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకుడు లోచలి రామకృష్ణ అన్నారు. మండలంలోని రింతాడ బాలికల ఆశ్రమ పాఠశాలలో ఇంటర్న్‌షిప్‌లో భాగంగా 12 రోజుల వృత్తి విద్య కోర్సులో రాణించిన విద్యార్థినులకు ధ్రువపత్రాలను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వృత్తి విద్య కోర్సులతో మెరుగైన ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం పాపయమ్మ, ఉపాధ్యాయులు సన్యాసిరావు పాల్గొన్నారు.

కడుతులలో మూగజీవాలు మృత్యువాత

ముంచంగిపుట్టు, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పనసపుట్టు పంచాయతీ కడుతుల గ్రామంలో పశువులు మృత్యువాత పడుతున్నాయి. గత వారం వ్యవధిలో సుమారు 12 మూగజీవాలు మృతి చెం దినట్టు బాధితులు రాజాబంధు, రాజేష్, సాధూరాం, రాజు, కృష్ణ, బుద్ధు, సొన్ను తదితరులు తెలిపారు. దీంతో ఆర్థికంగా నష్టపోతున్నామని వాపోయారు. పశు వైద్య శాఖ అధికారులుగ్రామంలో ప్రత్యేక పశు వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని వారు కోరారు.

ఆదివాసీలకు స్పెషల్ డీఎస్సీ నిర్వహించాలి

» ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర



అరకులోయలో రాస్తారోకో చేస్తున్న గిరిజన సంఘం నాయకులు

అరకులోయ, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): షెడ్యూల్డ్ ఆదివాసీ ప్రాంతంలో స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి కిల్లో సురేంద్ర డిమాండ్ చేశారు. మండల గిరిజన సంఘం కార్యదర్శి బుజ్జిబాబు ఆధ్వర్యంలో గిరిజన సంఘం నాయకులు గురువారం స్థానిక నాలుగురోడ్ల జంక్షన్‌లో రాస్తారోకో నిర్వహించారు. స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ జారీ తోపాటు ఆదివాసీ ప్రాంతంలో ఆదివాసీలకు వందశాతం రిజర్వేషన్ ఆర్డినెన్స్‌ను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర, జిల్లా కార్యదర్శి బాలదేవ్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఆదివాసీలకు స్పెషల్ డీఎస్సీని ప్రకటిస్తామని, శత శాతం రిజర్వేషన్ అమలుకు జీవో తెస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించారన్నారు. ప్రభుత్వం గిరిజనాబివృద్ధి, సంక్షేమంపై చిత్తశుద్ధి ఉంటే ఈ హా మీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. వీటిని అమలు చేయకుంటే ఆదివాసీ ప్రాంత గిరిజన నిరుద్యోగ యువతి, యువకులుతో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఆ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు కిల్లో జగన్నాథం, కిల్లో ముకుందు, నానిబాబు, బుజ్జిబాబు, మల్లేశ్, సుబ్బారావు, అప్పలస్వామి పాల్గొన్నారు.

మట్టి నమూనా పరీక్షలతో మేలు



దేగలపాలెంలో మట్టి నమూనాలు సేకరిస్తున్న దృశ్యం

కొయ్యూరు, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): భూమిలో ఉన్న పోషకాలు, వాటి లోపాలను గుర్తించి సాగులో మెలకువలకు మట్టి నమూనాల సేకరణ దోహదపడుతుందని ఏవో ఉమాదేవి పేర్కొన్నారు. గురువారం మండలంలో కొమ్మిక పంచాయతీ దేగల పాలెంల్లో భూములలో మట్టి నమూనాలను సేకరించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ ప్రతీ రైతు విధిగా వారి భూముల్లో మట్టి నమూనా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అనం తరం పంట పొలాలలో సూక్ష్మపోషకాల ఆవశ్యకతను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌ఏ పెంటన్న తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

నాణ్యతతో కస్తూర్బా కళాశాల భవనం నిర్మించండి



భవన నిర్మాణ స్థలం పరిశీలిస్తున్న శిశు సంక్షేమ శాఖ పీడీ స్వామినాయుడు

డుంబ్రిగుడ, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు ఉపయోగ పడేలా భవన నిర్మాణాలను చేపట్టాలని సమగ్ర శిక్ష ప్రాజెక్టు డైరెక్టర్ స్వామి నాయుడు సూచించారు. స్థానిక కేజీబీవీలో నూతనంగా మంజూరైన కళాశాల భవన నిర్మాణానికి సంబంధించి స్థలాన్ని పరిశీలించారు. నాణ్యతతో నిర్మాణాలు చేపట్టే చూడాలన్నారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర మండల స్టాక్ పాయింట్‌ను ఇటీవల వచ్చిన నోట్ బుక్స్ పరిశీలించారు. వీటిని పాఠశాలలకు సకాలంలో చేరేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని సూచించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేక అధికారిణి భవాని, ఎమ్మార్సీ సిబ్బంది నారాయణ, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలి

గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): మండలంలో భూబదలాయింపు చట్టానికి వ్యతిరేకంగా నిర్మిస్తున్న అక్రమ కట్టడాలపై రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని పెసా కమిటీ మండల సంఘం అధ్యక్షుడు కొర్ర బలరామ్ అన్నారు. గురువారం ఈ మేరకు డీటీ సీతారామ్, ఆర్ఐ మహదేవ్‌లకు వినతి పత్రం అందజేశారు.ఈసందర్భంగా బలరామ్ మాట్లాడుతూ ఆర్‌వీనగర్, రింతాడ, దుశ్చరపాలెం ప్రాంతాల్లో భూబదలాయింపు చట్టానికి వ్యతిరేకంగా నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. వీటిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పెసా కమిటీ నాయకులు మాదిరి చంటిబాబు, గొర్లె వీరవెంకట్,రామచంద్రుడులున్నారు.

ఘనంగా గంగమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం



కాకరపాడులో అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

కొయ్యూరు, ఏప్రిల్ 24, (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కాకరపాడులో గ్రామదేవత గంగాలమ్మ తల్లి ఆలయ ప్రథమ వార్షిక మహోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు డి శ్రీరామ చంద్రమూర్తిశర్మ, రేవళ్ల శాంతి దుర్గమ్మ తల్లి ఆలయ ధర్మకర్త మూలపర్తి సూరిబాబు ఆధ్వర్యంలో అమ్మవారికి పాలాభిషేకం, పంచామృతాలతో అభిషేకాలను గ్రామస్థులు ఘనంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారిని పుష్పాలతో అలంకరించి ప్రత్యేక కుంకుమార్చనలు నిర్వహించారు. వివిధ రకాల పిండి వంటలు పళ్ళు , పలహారాలను అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. అనంతరం ఆవరణలో అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు.విగ్రహదాతలు అయిన వీరబాబు, శ్యామలాదేవి కుటుంబాలతో బాటు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు అమ్మవారికి సారే , చీరలను సమర్పించారు.

పోలీసుల చొరవతో రహదారిపై గండి పూడ్చివేత



కోతకుగురైన రహదారిని పూడ్చివేత పనుల్లో సీఐ వరప్రసాద్, ఎస్సై అప్పలసూరి

గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): చింతపల్లి-సీలేరు ప్రధాన రహదారి జీకేవీధి సమీపంలో కోతకుగురైన రహదారిని పోలీసులు ఎక్సకవేటర్‌తో పూడ్చివేశారు. ప్రధాన రహదారిపై వర్షపు నీరు ప్రవహించి కోతకు గురైంది. దీంతో రాత్రివేళ ప్ర వాహనాలు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది. పత్రికల్లో కథనాలు రావడంతో స్థానిక సీఐ వర ప్రసాద్, ఎస్ఐ అప్పలసూరి,స్థానిక యువత గురువారం రాళ్లు, మట్టివేసి పూడ్చివేశారు.

పక్కాగా భూముల రీ సర్వే ప్రక్రియ



సమావేశంలో మాట్లాడుతున్న డీడీ కుమార్

పాడేరురూరల్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): భూముల రీ సర్వే ప్రక్రియ పక్కాగా నిర్వహించాలని సర్వే ఉపసంచాలకులు డీఎల్‌బీఎల్ కుమార్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆరు మండలాల తహసీల్దార్‌లు, గ్రామ రెవెన్యూ అఫీసర్లు, ఆర్ఎస్‌డీటీలు, మండల సర్వేయర్లు, గ్రామ సర్వేయర్లతో వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 13వ నోటిఫికేషన్ సర్టిఫికేట్ జారీలో అల్లూరి జిల్లా వెనుకబడి ఉందన్నారు. జిల్లాలో రీ సర్వేకు 1,012 గ్రామాలు ఉండగా అందులో 504 గ్రామాలకు 13వ నోటిఫికేషన్ సర్టిఫికేట్ జారీ చేయగా 508 పెండింగ్‌లో ఉన్నట్టు వివరించారు. చీఫ్ కమిషన్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ అండ్ డైరెక్టర్ ఆఫ్ సర్వే సెటిల్మెంట్ ఉత్తర్వులు మేరకు వర్క్‌షాపు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతీ గ్రామ సర్వేయర్‌ను, వీఆర్‌వోను లాగిన్ చేయడంలో ఉన్న సమస్యలు తెలుసుకుని పరిష్కారాలు తెలియజేశారు. గైర్హాజరైన వీఆర్‌వోలు, వీఎస్‌లకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ప్రతీ వీఆర్‌వో, వీఎస్‌కు రీ సర్వే ప్రక్రియ పై అవగాహన ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హెడ్‌క్వార్టర్ ఇన్‌స్పెక్టర్ ఎస్.నాగేశ్వరరావు, ఏడీ సర్వే హెడ్‌క్వార్టర్ ఎం.రంగపాండు, సీనియర్ ఇనస్పెక్టర్ జి.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు ప్రణాళికతో 'పది'లో ఉత్తమ ఫలితం

» 91శాతం ఉత్తీర్ణతతో కొయ్యూరు మండలం డివిజన్‌లో ముందంజ

» ఉపాధ్యాయుల కృషితోనే సాధ్యం

కొయ్యూరు, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి పరీక్షల్లో మండలం లో శత శాతం ఉత్తీర్ణత ధ్యేయంగా ఉపాధ్యాయులు చేసిన కసరత్తు డివిజన్ స్థాయిలోనే మండలానికి ప్రత్యేక గుర్తింపు లభించేలా అత్యుత్తమ ఫలితాలు వచ్చాయి. బుధవారం విడుదలైన ఫలితాల్లో మండలస్థాయిలో 91 ఉత్తీర్ణత శాతం నమోదు కావడం విద్యార్థుల తల్లిదండ్రులనుంచి హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. మూడు నెలల ముందు నుంచే మండల వ్యాప్తంగా పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు, అదనపు స్టడీ, వెనుక బడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టితో ఈ ఫలితాలు సాధించడమైందని చెప్పవచ్చు. ఈ ఏడాది మార్చిలో జరిగిన జరిగిన పరీక్షలకు మండలంలో 11 గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలతో పాటు గురుకుల పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జడ్పీ ఉన్నత పాఠశాల, కస్తూర్బా గాంధీ పాఠశాలతో కలిపి మొత్తం 15 పాఠశాలలకు చెందిన 680 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరయ్యారు. వీరంతా ఉత్తీర్ణత సాధించేలా సంబంధిత విద్యాశాఖాధికారులు నిర్దేశించిన 100 రోజులు ప్రణాళిక పకడ్బందీగా అమలుతో పాటు ఆయా పా ఠశాలల్లో ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించారు. విద్యార్థులను గ్రూపులుగా విభజించి చదివించటం, సబ్జెక్టుల వారీగా విద్యార్థుల సామర్థ్యం పరీక్షించి వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వహించారు. సందేహాలను గుర్తించి నివృత్తి చర్యలు ముమ్మరం చేశారు. అలాగే, విద్యార్థులు పరీక్షల ముందు ఏవిధమైన అనారోగ్యాలకు గురి కాకుండా ముందస్తు చర్యలు చేపడుతూ ప్రత్యేక భోజనం, చదుకునే సమయంలో అదనంగా పౌష్టికాహారం అందజేశారు. ముఖ్యంగా విద్యార్థి సామర్థ్యంపై ఆధారపడేలా చూసి, పరీక్షల్లో మాస్ కాపీయింగ్‌కు అవకాశం లేకుండా నిరోధించారు. కలెక్టరుతో పాటు ఐటీడీఏ పీవో హెచ్చరికలతో పరీక్షల కేంద్రాల్లో సిట్టింగ్ స్క్వాడ్, అదనపు పర్యవేక్షణతో పాటు మాస్ కాపీయింగ్ పూర్తి స్థాయిలో నిరోధించేలా తహసీల్దారు, ఎంపీడీవో, పోలీస్ అధికారులకు ప్రత్యేక బాధ్యతలు నిర్వర్తించారు. జిల్లా కేంద్రం నుంచి వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షణ తదితర చర్యలతో పరీక్షలు నిర్వహించారు. దీనిని ముందుగానే గుర్తించిన మండలంలో 15 పాఠశాలల్లో సిబ్బంది విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపారు. అందరినీ పరీక్షలకు సన్నద్ధం చేశారు. దీంతో పాడేరు డివిజన్ 11 మండలాలలో కన్నా మెరుగైన ఉత్తమ ఫలితాలు సాధించగలిగారు. ఏటీడబ్ల్యువో క్రాంతికుమార్, ఎంఈవో రాంబాబు పాఠశాలల్లో 100 రోజుల కార్యచరణ ప్రణాళిక అమలుపై తరుచూ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. నిర్దేశిత నియామవళిని పక్కాగా అమలు చే యటంతో మండలంలో పదోతరగతిలో అన్ని మండలాలతో పోలిస్తే మెరుగైన ఫలితాలు వచ్చాయనే వాదన బలంగా వినిపిస్తోంది.



కొయ్యూరు గురుకులంలో ప్రత్యేక తరగతులు (ఫైల్)

ఉదయం మంచు.. మధ్యాహ్నం ఎండ

» పాడేరులో 38.2 డిగ్రీల ఉష్ణోగ్రత

పాడేరు, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): మన్యంలో గురువారం ఉదయం పొగమంచు, ఆతర్వాత ఎండ తీవ్రంగానే కాసింది. దీంతో జనం ఎండ ప్రభావానికి అల్లాడుతున్నారు. జిల్లా కేంద్రం పాడేరులో గురువారం 38.2 డిగ్రీల సెల్సియస్ గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదు కాగా కొయ్యూరులో 37.8, పెదబయలులో 37.4, అరకులోయలో 35.5, ముంచంగిపుట్టులో 35.4, అనంతగిరిలో 35.3, జి.మాడుగులలో 34.4, చింతలిపల్లిలో 34.1, జీకేవీధి, హుకుంపేటలో 33.6 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

భక్తులకు ప్రత్యేక సదుపాయాలు కల్పించాలి

చింతపల్లి, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): భక్తులకు ఉత్సక కమిటీ, అధికార యంత్రంగం ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు అన్నారు. గురువారం అమ్మవారి జాతరకు హాజరుకావాలని ఉత్సవ కమిటీ సభ్యులు మాజీ మంత్రికి ఆహ్వాన పత్రికను అందజేశారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు దురియా హేమంత్ కుమార్, ప్రధాన కార్యదర్శి పసుపులేటి వినాయకరావు, కార్యదర్శి, జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ జాతరలో భక్తులకు మినరల్‌వాటర్

ముత్యాలమ్మ జాతరలో భక్తులకు మినరల్‌వాటర్ సదుపాయం కల్పిస్తున్నట్టు ఆదివాసీ ట్రస్టు చైర్మన్ కోరాబు బాలంపడాల్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట వెయ్యి లీటర్ల మినరల్ వాటర్ ట్యాంక్‌ని ఆదివాసీ ట్రస్టు సభ్యులు ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో ట్రస్టు సభ్యుడు మోరి రవి పాల్గొన్నారు.

'ఓటర్ల జాబితాలో అభ్యంతరాలను తెలపండి'



రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడుతున్న డీఆర్వో

అనకాపల్లి కలెక్టరేట్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి) : ఓటర్ల జాబితా తయారీలో అభ్యంతరాలు ఉంటే రాజకీయ పార్టీ నేతలు తనదృష్టికి తీసుకురావాలని డీఆర్వో వై.సత్యనారాయణరావు సూచించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం వివిధ రాజకీయ పార్టీల నేతలతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితాను పక్కాగా తయారు చేసేందుకు ఎన్నికల సంఘం పటిష్ఠ చర్యలు చేపడుతున్నట్టు చెప్పారు. ఇందులో భాగంగా జాబితా తయారీలో లోపాలు ఉంటే తెలపాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ వాసునాయుడుతో పాటు పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు.

పక్కాగా భూముల రీ సర్వే : తహసీల్దార్



నల్లరేగులపాలెంలో సర్వే వివరాలు తెలుసుకుంటున్న తహసీల్దార్ చిన్నికృష్ణ

సబ్బవరం, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న భూముల రీ సర్వేను పక్కాగా చేపట్టాలని తహసీల్దార్ బి. చిన్నకృష్ణ సూచించారు. మండలంలోని నల్లరేగులపాలెంలో జరుగుతున్న రీ సర్వేను గురువారం పరిశీలించి మాట్లాడారు. రైతుల సమక్షంలో హద్దులు నిర్ణయించి సర్వే చేయాలన్నారు. రైతులు తమ ఆధార్ జెరాక్స్, రెండు ఫొటోలు, ఆధార్‌తో అనుసంధానమైన ఫోన్ నంబరు, భూమికి సంబంధించిన పత్రాలను సర్వే సిబ్బందికి అందజేసి సహకరించాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ ఎల్ అప్పారావు, సిబ్బంది పాల్గొన్నారు.

డిపో ఎదుట ఆర్టీసీ కార్మికుల నిరసన



డిపో ఎదుట నిరసన తెలుపుతున్న ఆర్టీసీ కార్మికులు

అనకాపల్లి టౌన్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి) : సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆర్టీసీ ఎన్ఎంయూఏ ఆధ్వర్యంలో పలువురు కార్మికులు గురువారం డిపో ఎదుట నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎండీ ఆదేశాల మేరకు 1/2019 సర్క్యులర్‌ను అమలు చేయాలని, సర్క్యులర్‌కు విరుద్ధంగా సస్పెన్షన్ చేసిన డ్రైవర్, కండక్టర్లను విధుల్లోకి తీసుకోవాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ డిపో అధ్యక్షుడు ఏఎస్ రావు, రీజనల్ కార్యదర్శి పి.సుధాకర్, కె.ఎం.రావు తదితరులు పాల్గొన్నారు.

'విద్యార్థులు లక్ష్యంతో చదివితే సత్ఫలితాలు'



వేడుకల్లో విద్యార్థులతో కలిసి పాల్గొన్న ఈడీ సమీర్‌శర్మ, తదితరులు

పరవాడ, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): సింహాద్రి ఎన్టీపీసీకి చెందిన బాల భారతి పబ్లిక్ స్కూల్ వార్షికోత్సవాన్ని బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. సింహాద్రి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఈడీ) సమీర్‌శర్మ ముఖ్య అతిథిగా హాజరై వేడుకలను ప్రారంభించి ప్రసంగించారు. విద్యార్థులు ఇష్టపడి చదివితే మంచి ప్రయోజకులుగా ఎదుగుతారన్నారు. ప్రతి విద్యార్థి ఓ లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని ముందుకు సాగాలని సూచించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ఈ కార్యక్రమంలో దీపికా లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు నీతాశర్మ, పాఠశాల ప్రిన్సిపాల్ వసంతిదేవి, సింహాద్రి ఎన్టీపీసీకి చెందిన వివిధ విభాగాల జీఎంలు, ఏజీఎంలు, ఉద్యోగులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అనకాపల్లిలో హనుమాన్ శోభా యాత్ర రేపు



విలేకరులతో మాట్లాడుతున్న డాక్టర్ డీడీ నాయుడు

అనకాపల్లి టౌన్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి) : విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శనివారం ఇక్కడ భారీ ఎత్తున హనుమాన్ శోభాయాత్ర నిర్వహించనున్నట్టు పరిషత్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ డీడీ నాయుడు తెలిపారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆ రోజు మధ్యాహ్నం మూడు గంటలకు సుంకరమెట్ట సూర్యనారాయణ, సత్యనారాయణస్వామి ఆలయం నుంచి ఈయాత్ర ప్రారంభం కానుందన్నారు. మెయిన్ రోడ్డు గుండా శారదానది ఒడ్డున గల ఘాట్ వద్దకు చేరుకున్న అనంతరం గంగాహారతి ఇవ్వడం జరుగుతుందన్నారు. అక్కడి నుంచి కొత్తూరు వంతెన వద్ద గల ఆంజనేయస్వామి ఆలయం వరకు ఈ యాత్ర సాగుతుందని చెప్పారు. ఈ శోభాయాత్రలో అయోధ్య రథం, విగ్రహాలతో పాటు శిల్పి కామధేను ప్రసాద్ తయారు చేసిన హనుమాన్ విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నామన్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరు కావాల్సిందిగా కోరారు. పరిషత్ ప్రతినిధులు నుదురుపాటి తాతాజీ, శ్రీకాళహస్తి, అరవెల్లి సాయిప్రదీప్, కరణం నూకునాయుడు, సరిసా సింహాచలం, ఆర్ఎస్ఎస్ నగర ప్రచారక్ విల్లూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బెట్టింగ్ కేసులో ఏయూ ఉద్యోగులు..!

▸▸ ఒకరు అరెస్టు, పరారీలో మరొకరు

ఎండాడ (విశాఖపట్నం), ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): ఆంధ్ర విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న ఇద్దరు ఉద్యోగులపై సైబర్ క్రైమ్ పోలీసులు బెట్టింగ్ కేసు నమోదు చేసినట్టు తెలిసింది. నగరంలో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న ముఠాలో వీరిద్దరూ కీలకంగా వ్యవహరించినట్టు పోలీసులు నిర్ధారించినట్టు సమాచారం. ఈ ముఠాపై నిఘా పెట్టి, తాజాగా నలుగురిని అరెస్టు చేసినట్టు తెలిసింది. వారిలో ఒక ఏయూ ఉద్యోగి ఉన్నారని, మరో ఉద్యోగి పరారీలో ఉన్నారని తెలిసింది. ఇదిలావుండగా ఆన్‌లైన్ బెట్టింగ్ కేసుకు సంబంధించి ఇప్పటికే శివాజీపాలేనికి చెందిన తోనంగి శ్రీనివాసరావు, ఇసుకతోటకు చెందిన మువ్వల మధు, పెదవాల్తేరు ఆదర్శనగర్‌కు చెందిన యెంపల్లా రాజేశ్, ముడసర్లోవకు చెందిన కాసారపు చిన్నారావు, మధురవాడకు చెందిన చిట్టజల్లు బ్రహ్మాజీలపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. వీరిలో మధు మినహా (పరారీలో ఉన్నాడు) మిగిలిన వారిని అరెస్టు చేసినట్టు తెలిసింది. కేసు వివరాలను సైబర్ క్రైమ్ పోలీసులు గోప్యంగా ఉంచడం పలు అనుమానాలకు తావిస్తోంది.

ఉగ్రవాదుల దుశ్చర్యపై నిరసనలు

▸▸ ముక్త కంఠంతో ఖండించిన కూటమి శ్రేణులు ▸▸ కొవ్వొత్తులతో బీజేపీ నేతల ర్యాలీ ▸▸ జనసేన నాయకులు మౌనదీక్ష

కొత్తూరు, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి) : జమ్మూ కశ్మీర్‌లోని పెహల్గామ్‌లో హిందువులపై టెర్రరిస్టులు జరిపిన దాడిని ఖండిస్తూ భారతీయ జనతా పార్టీ, విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి కొవ్వొత్తులతో నిరసన నిర్వహించారు. అనకాపల్లి పట్టణంలోని నెహ్రూచౌక్ కూడలిలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు మాట్లాడుతూ పర్యాటకులపై జరిగిన దాడిని ఖండించారు. ఇలాంటి దుష్చర్యలకు పాల్పడిన ఉగ్రవాదులను పట్టుకొని ఉరి తీయాలన్నారు. ఈ కాల్పుల్లో మృతి చెందిన వారిని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సంఘ్ పరివార్ క్షేత్రాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే, ఉగ్రవాద దాడిలో మృతులకు సంతాపంగా అనకాపల్లి జనసేన కార్యాలయంలో గురువారం ఆ పార్టీ శ్రేణులు మౌనదీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు నోటికి నల్లరిబ్బన్లు కట్టుకొని నిరసన తెలియజేశారు. పార్టీ నాయకులు తాడి రామకృష్ణ, దూలం గోపీ, మంగా ఈశ్వర్, అప్పికొండ గణేశ్‌లు మాట్లాడుతూ జమ్ము, కాశ్మీర్‌లోని పెహల్గామ్ ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి 28 మందిని హతమార్చడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఉగ్రవాదానికి సహకరిస్తున్న వారిని ఏరి పారేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దేశ సమగ్రతకు, శాంతికి భంగం కలిగించే వారికి సరైన గుణపాఠం చెప్పాలని పేర్కొన్నారు. ఇటువంటి దుశ్చర్యలను అంతా ముక్తకంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పావాడ కామరాజు, కాండ్రేగుల జోగేంద్ర, గణేష్, సందీప్‌లతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.



అనకాపల్లిలోని నెహ్రూచౌక్ కూడలిలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ శ్రేణులు



నోటికి నల్ల రిబ్బన్లు కట్టుకుని మౌనదీక్ష చేస్తున్న జనసేన పార్టీ నాయకులు

రూ.1000ల సిల్వర్ నాణేల సేకరణ



800, 900, 1000 రూపాయల సిల్వర్ కాయిన్స్

అనకాపల్లి టౌన్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి) : గత నెలలో ముంబై మింట్ విడుదల చేసిన రూ.800లు, రూ.900లు, రూ.1000ల సిల్వర్ నాణేలను స్థానిక శ్రీ లక్ష్మీనారాయణనగర్‌కు చెందిన సానా వెంకటరావు సేకరించారు. రూ.800, రూ.900లు సిల్వర్ నాణేల వెనుక పార్శ్వనాథ్ భగవాన్ లోగో, రూ.1000ల సిల్వర్ నాణెం వెనుక జైన్ ఆచార్యశ్రీ లోగోలు ఉన్నాయి. ముంబై, కోల్‌కత్తా మింట్‌లు ఎప్పుడు నాణేలు విడుదల చేసినా వాటిని దక్కించుకోవడం తన హాబీ అని సానా వెంకటరావు తెలిపారు.

క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం కిట్లు



కిట్‌లను అందజేస్తున్న డాక్టర్ కనకఅప్పారావు

పరవాడ, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి) : ప్రధాన మంత్రి టీబీ ముక్త భారత్ అభియాన్ పథకంలో భాగంగా ప్రభుత్వం సమకూర్చిన పౌష్టికాహారం కిట్లను పలువురు క్షయ రోగులకు గురువారం వాడచీపురుపల్లి వైద్యాధికారి డాక్టర్ వి.కనకఅప్పారావు అందజేశారు. మందులు వాడుతూ పౌష్టికాహారాన్ని తీసుకోవడం ద్వారా క్షయను పూర్తిగా నిర్మూలించవచ్చునన్నారు. అచ్యుతాపురం టీబీ యూనిట్ పరిధిలో గల క్షయ రోగులకు పౌష్టికాహారం కిట్లు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ సిబ్బంది సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అమ్మవార్ల పండుగలు

▸▸ ఎమ్మెల్యేలు పంచకర్ల, బండారు ప్రత్యేక పూజలు



వెన్నెలపాలెంలో దుర్గమాంబను దర్శించుకుంటున్న ఎమ్మెల్యే బండారు



జల్లెలపాలెంలో మరిడిమాంబను దర్శించుకుంటున్న ఎమ్మెల్యే పంచకర్ల

పరవాడ, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి) : వెన్నెలపాలెంలో దుర్గమాంబ పండుగను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేకువజాము నుంచి విశేష పూజలు ప్రారంభమయ్యాయి. మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి దంపతులతో పాటు పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బండారు అప్పలనాయుడు, స్థానిక నాయకులు వెన్నెల పెద్దింటి అప్పలనాయుడు, వెన్నెల ఏకుల అప్పారావు, పైలా రథాల సన్యాసిరావు, వెన్నెల సన్యాసిరావు, లోకిరెడ్డి అబి సన్యాసినాయుడు తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు. సాయంత్రం అమ్మవారి ఘటాలను గ్రామ పుర వీధుల్లో ఊరేగించి అనంతరం ఆలయం వద్ద అనుపోత్సవం నిర్వహించారు. రాత్రి ఏడు గంటల నుంచి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. అలాగే, రావాడ పంచాయతీ పరిధి జల్లెలపాలెంలో మరిడిమాంబ పండుగ వైభవంగా జరిగింది. ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బండారు అప్పలనాయుడు, మాజీ ఎంపీపీ పైలా జగన్నాథరావు, పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతకాయల ముత్యాలు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కన్నూరు వెంకటరమణ, సర్పంచ్ మోటూరు సన్యాసినాయుడు, టీడీపీ మండల అధ్యక్షుడు వియ్యపు చిన్న తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. సాయంత్రం అమ్మవారి ఘటాలను ఊరేగించి ఆలయం వద్ద అనుపోత్సవం నిర్వహించారు.

సబ్బవరం : నారపాడులో మరిడిమాంబ, గుల్లేపల్లిలో బంగారమ్మతల్లి పండుగలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవార్లకు మొక్కులు, ముడుపులు చెల్లించుకున్నారు సాయంత్రం తప్పెటగుళ్ల, కోలాటం, సాముగరిడీలు, బాణసంచా కాల్పులతో అమ్మవారి ఊరేగింపు, అనంతరం అనుపోత్సవం జరిగింది. అమ్మవార్లను పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు, ఎంపీపీ బోకం సూర్యకుమారి, వైస్ ఎంపీపీ-2 మమిడి లక్ష్మ, సర్పంచులు బండారు మంగ, ఎం.శంకరరావు, తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు పీబీవీఎస్ఎన్ రాజు, భరణికాన బాబూరావు, ఇందలి రమణ, గజ్జి నర్సింగరావు, బండారు శ్రీను, కర్రి కనకరాజు తదితరులు దర్శించుకున్నారు.

గ్రామ, బూత్ కమిటీల్లో యువత, మహిళలకు ప్రాధాన్యం



సమావేశంలో మాట్లాడుతున్న పీలా గోవింద

కశింకోట, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి) : గ్రామ, బూత్ కమిటీల్లో యువతకు, మహిళలకు ప్రాధాన్యం ఉంటుందని అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. మండలంలోని చెరకాం, తీడ గ్రామాల్లో గురువారం టీడీపీ సంస్థాగత ఎన్నికల కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. అనంతరం నూతనంగా ఎన్నికైన చెరకాం గ్రామ టీడీపీ అధ్యక్షుడు బండారు అప్పారావు, ప్రధాన కార్యదర్శి చుక్క చిరంజీవి, తీడ గ్రామ టీడీపీ అధ్యక్షుడు మేడిశెట్టి సన్యాసినాయుడు, ప్రధాన కార్యదర్శి చిరికి సన్యాసినాయుడులతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర, టీడీపీ నాయకులు ఉగ్గిన రమణమూర్తి, కాయల మురళీ, గొంతిన శ్రీనివాసరావు, అక్కునాయుడు, ఈశ్వరరావు, వేగి గోపి, షేక్ బాబర్ తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం గోదాము తనిఖీ

అనకాపల్లి కలెక్టరేట్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి) : జిల్లా పోలీస్ కార్యాలయ సమీపంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లు (ఈవీఎం) భద్రపరిచిన గోదామును డీఆర్వో వై.సత్యనారాయణరావు గురువారం తనిఖీ చేశారు. నెలవారీ తనిఖీల్లో భాగంగా వివిధ రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో గోదామును పరిశీలించి సీసీ కెమెరాల పనితీరును, ప్రధాన ద్వారానికి ఉన్న సీల్‌లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో షేక్ ఆయిషా, టీడీపీ జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు తదితరులు పాల్గొన్నారు.

గవరపాలెంలో షూటింగ్ సందడి

అనకాపల్లి టౌన్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి) : స్థానిక గవరపాలెం నీలకంఠరావు వీధి వద్ద గురువారం సాయంత్రం సినిమా షూటింగ్ సందడి నెలకొంది. 'అనకాపల్లి' పేరుతో నక్కిన త్రినాథరావు తీస్తున్న ఈ చిత్రం షూటింగ్ గవరపాలెంలో నిర్వహించడంతో స్థానికులు పెద్ద ఎత్తున హాజరై తిలకించారు. కొన్ని సన్నివేశాలను ఇక్కడ తెరకెక్కించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

సబ్బవరం, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి) : సబ్బవరం-2 సెక్షన్‌లోని 33 కేవీ ఫీడర్‌లో శుక్రవారం నిర్వహణ పనులు నిర్వహించనున్నట్టు ఏపీఈపీడీసీఎల్ ఈఈ ఎస్.రామకృష్ణ తెలిపారు. ఈ కారణంగా ఉదయం ఎనిమిది నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు అంతకాపల్లి సబ్ స్టేషన్ పరిధిలో గల గ్రామాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనుందని, ఆయా వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

మాతృదేవోభవ అవార్డుకు రచయిత్రి శ్రీదేవి ఎంపిక



అనకాపల్లి టౌన్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి) : ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలకు పట్టణానికి చెందిన రచయిత్రి గంపా శ్రీదేవికి ఆహ్వానం అందింది. ఏలూరు మహా లక్ష్మి గోపాలస్వామి కల్యాణ మండపంలో మే 11, 12 తేదీల్లో ఈ వేడుకలు జరగనున్నాయి. అనేక మంది కళాకారులు, రచయితలు, కవులు ఈ సంబరాలకు శ్రీకారం చుట్టారని శ్రీదేవి తెలిపారు.

విద్యార్థులకు బ్యాగ్‌లు పంపిణీ

పరవాడ, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి) : సింహాద్రి ఎన్టీపీసీ సామాజిక బాధ్యతలో భాగంగా సమకూర్చిన స్కూల్ బ్యాగ్‌లు, వాటర్ బాటిళ్లను సంస్థ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుడు గుంటూరు శ్రీనివాస్ ఆధ్వర్యంలో పరవాడ బాలికలు, బాలుర వసతి గృహం విద్యార్థులకు అందజేశారు.

ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం



తుమ్మపాల ఎంపీడీవో కార్యాలయంలో నాయకుల చిత్రపటాల వద్ద నివాళి

తుమ్మపాల, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి) : అనకాపల్లి మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో గురువారం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంపీపీ గొర్లి సూరిబాబు హాజరై మాట్లాడారు. 73వ రాజ్యాంగ సవరణ చట్టం 1993లో రాష్ట్రపతి ఆమోదం పొందిన తరువాత ఏప్రిల్ 24 నుంచి అమలులోకి వచ్చిందన్నారు. నాటి నుంచి ఏటా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్టు చెప్పారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సేవలందించేందుకు పంచాయతీరాజ్ శాఖ ఎంతగానో కృషి చేస్తుందన్నారు. తొలుత దేశ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే మెయిన్ రోడ్డులో పంచాయతీరాజ్ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కూండ్రం పంచాయతీ కార్యాలయంలో...

కొత్తూరు : అనకాపల్లి మండలం కూండ్రం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ నందారపు లక్ష్మి మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకుడు నందారపు సూరిబాబు, ఉప సర్పంచ్ వారది సన్యాసమ్మ, జనసేన పార్టీ కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పరవాడలో...

పరవాడ : గ్రామాల అభివృద్ధిలో పంచాయతీలే కీలక పాత్ర పోషిస్తున్నాయని ఎంపీపీ పైలా వెంకట పద్మలక్ష్మి అన్నారు. ఇక్కడి మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో గురువారం నిర్వహించిన జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవంలో ముఖ్య అతిథిగా మాట్లాడారు. గ్రామ స్వరాజ్య స్థాపన కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందన్నారు. దీనిలో భాగంగా నిధులను నేరుగా గ్రామ పంచాయతీలకు అందిస్తున్నట్టు చెప్పారు. తొలుత గాంధీ, అంబేడ్కర్ చిత్రపటాలకు ఆమె పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె.ధర్మారావు, ఎంఈవో దివాకర్‌రావు, ఎంపీటీసీ సభ్యుడు పైలా శ్రీనివాసరావు, కో-ఆప్షన్ సభ్యుడు షైలపల్లి అప్పన్న, మాజీ సర్పంచ్ చుక్క రామునాయుడు, ఏవో రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



పరవాడ మండల పరిషత్ కార్యాలయంలో...



సబ్బవరం మండల పరిషత్ కార్యాలయంలో...

సబ్బవరంలో..

సబ్బవరం :జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించారు. కార్యాలయ ఏవో శివప్రసాద్ నారాయణ తొలుత గాంధీజీ, అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి గ్రామాన్ని ఆ గ్రామ ప్రజలే స్వయంగా పరిపాలించుకునేందుకు పంచాయతీరాజ్ వ్యవస్థను ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీలు కర్రి అప్పారావు, పలువురు సర్పంచులు, బలిరెడ్డి కనకరాజు, పెతకంశెట్టి రామకోటి అప్పారావు, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

టెన్త్‌లో శతశాతం ఫలితాలతో మెరిసిన ప్రైవేటు పాఠశాలలు



కె.మౌర్యశ్రీ (585)



టి.సాయి ధనుష్ (580)

అనకాపల్లి టౌన్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి) : పదో తరగతిలో పట్టణంలోని సిటీ పబ్లిక్ స్కూల్ శతశాతం ఫలితాలు సాధించింది. ఈ పాఠశాల నుంచి 29 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, అందరూ ఉత్తీర్ణులైనట్టు యాజమాన్యం తెలిపింది. వీరిలో కె.మౌర్యశ్రీ 585, టి.సాయిధనుష్ 580 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచారన్నారు. పదిహేను మంది విద్యార్థులు 500 పైబడి మార్కులు సాధించినట్టు చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులను కరస్పాండెంట్ కేవీపీఎస్ ప్రకాశరావు, ప్రిన్సిపాల్ కె.ఉమాదేవి తదితరులు అభినందించారు.

వివేకానంద ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో..

కశింకోటలోని వివేకానంద ఇంగ్లీషు మీడియం స్కూల్ పదో తరగతిలో శతశాతం ఫలితాలు సాధించింది. మొత్తం 38 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా అంతా ఉత్తీర్ణులయ్యారు. వీరిలో బొండా చరణ్‌సాయి 592 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో, ఎం.మనస్వి 590 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో, మళ్ల గుణప్రియ 586 మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచారు. 19 మంది విద్యార్థులు 500పైగా మార్కులు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను కరస్పాండెంట్ మళ్ల జగదీష్, ప్రిన్సిపాల్ శైలజ అభినందించారు.



వివేకానంద స్కూల్‌లో విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

సెయింట్ జాన్స్ స్కూల్‌లో...



జి.పూర్ణసాయి (587)



డి.గ్రీష్మ (582)

కశింకోట సెయింట్ జాన్స్ స్కూల్ విద్యార్థులు టెన్త్‌లో ప్రతిభ చూపారు. మొత్తం 24 మంది పరీక్షలకు హాజరుకాగా, అందరూ ఉత్తీర్ణులైన శతశాతం ఫలితాలు సాధించారు. ప్రథమ స్థానంలో జి.పూర్ణసాయి 587మార్కులతో, ద్వితీయ స్థానంలో డి.గ్రీష్మసాయి 582 మార్కులతో, తృతీయ స్థానంలో ప్రధాన్ ప్రవీణ్ 575, వి.కీర్తిశ్రీ 550 మార్కులతో నిలిచారు. వీరిని ప్రిన్సిపాల్ రూపనంది అభినందించారు.

పరిశుభ్రతే రక్ష!



కంటికి సరిగా కనిపించని దోమ మనిషి ప్రాణాలు హరించే స్థాయిలో హాని చేస్తుంది. ముఖ్యంగా ఆడ ఎనాఫిలిస్ దోమ యమపాశం లాంటిది. ఆహార సేకరణలో భాగంగా మనిషి రక్తాన్ని పీల్చే సందర్భంలో విడుదల చేసే స్పోరోజాయిడ్స్ మనకు తెలియకుండానే ప్రాణాలు హరిస్తాయి. రక్తంలో చేరిన వెంటనే కాలేయాన్ని ఆశ్రయించి విజృంభిస్తాయి. వీటి ఎదుగుదలను సకాలంలో గుర్తించకపోతే మలేరియా మహమ్మారి ప్రాణాలను కబళిస్తుంది.



ఏటా వణికిస్తున్న మలేరియా

- అవగాహన లోపమే కారణం
- ఉమ్మడి జిల్లాలో తీవ్రత అధికం
- ఏజెన్సీలో భారీగా నమోదవుతున్న కేసులు
- వర్షాకాలంలో దోమల విజృంభణ
- ప్రభావం చూపిన ముందస్తు చర్యలు
- నేడు ప్రపంచ మలేరియా వ్యతిరేక దినోత్సవం

(విశాఖపట్నం/ నర్సీపట్నం-ఆంధ్రజ్యోతి)

ఏజెన్సీ ప్రాంతం అధికంగా ఉన్న ఉమ్మడి విశాఖ జిల్లాను ఉక్కిరిబిక్కిరి చేస్తున్న వ్యాధుల్లో మలేరియా ఒకటి. వర్షాకాలంలో ఆందోళన రేకెత్తించే స్థాయిలో ఈ వ్యాధి ప్రబలుతుంటుంది. ముందస్తు జాగ్రత్తలు, ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నా కేసుల సంఖ్య అదుపులోకి రావడం లేదు. నేడు ప్రపంచ మలేరియా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లాలో మలేరియా పరిస్థితి, వ్యాధి విజృంభణకు కారణాలు, అందుతున్న సేవలపై కథనం.

మలేరియా ప్రపంచాన్నే వణికిస్తోంది. ఏటా వ్యాధి బారిన పడుతున్న వారి సంఖ్య అధికంగా నమోదవుతోంది. ప్రభావాన్ని తగ్గించి, మరణాలను అదుపుచేసేందుకు ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏటా పలు అవగాహన కార్యక్రమాలు చేపడుతోంది. ఏటా ప్రత్యేక థీమ్‌తో కార్యక్రమాలు రూపొందిస్తున్నారు. ఈ ఏడాది 'మలేరియా మనతో ముగుస్తుంది' థీమ్‌తో ప్రజల్లో అవగాహన కల్పించనున్నారు.

ఇలా వ్యాపిస్తుంది

ఆడ ఎనాఫిలిస్ దోమ ద్వారా మలేరియా వ్యాప్తి చెందుతుంది. దోమ లాలాజల గ్రంథుల్లో స్పోరోజాయిడ్స్ ఉంటాయి. దోమ కుట్టగానే విడుదలయ్యే వీటితో అత్యంత ప్రమాదమని నిపుణులు చెబుతున్నారు. స్పోరోజాయిడ్స్ రక్తంలోకి వెళ్లిన అరగంటలోనే కాలేయ కణాల్లోకి చేరిపోయి సెల్స్‌ను పగలగొడతాయి. పదినుంచి పన్నెండు రోజుల్లో జ్వర లక్షణాలు కనిపిస్తాయి. దీనినే ఇంక్యుబేషన్ పీరియడ్ అంటారు. ఈ సమయంలో రక్త పరీక్షలు చేయించుకోవడం ద్వారా మలేరియా వ్యాధిని గుర్తించవచ్చు. సాధారణంగా జూన్ నుంచి అక్టోబరు మధ్య మలేరియా వ్యాపిస్తుంది. ఈ కాలంలో వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో నీటి నిల్వలు పెరిగి దోమల వృద్ధికి దోహదపడుతుంది. ఏజెన్సీలో దోమల ప్రభావం ఎక్కువ. అక్కడే ఎక్కువ కేసులు నమోదవుతాయి.

ఏజెన్సీలో తీవ్రతకు కారణాలు

ఏజెన్సీలో మలేరియా కేసులు అధికంగా నమోదవడానికి పలు అంశాలు దోహదం చేస్తున్నట్టు అధికారులు వివరిస్తున్నారు. ప్రధానంగా మలేరియా దోమ ప్రబలడానికి అనుకూల వాతావరణం, తక్కువ టెంపరేచర్, ఏడాది పొడుగునా పారే సెలయేళ్లు, కొండలు, అడవులకు దగ్గరలో గిరిజన పల్లెలు ఉండడం కారణంగా భావిస్తున్నారు.

చర్యలతో రాని ఫలితం

మలేరియా రహిత జిల్లాగా మార్చేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నా ఫలితాలు రావడంలేదు. సిబ్బంది నిర్లక్ష్యం, క్షేత్రస్థాయికి అవగాహన కార్యక్రమాలు చేరకపోవడం కారణం. ఎపిడమిక్ ప్రిపరేషన్‌లో భాగంగా దోమ తెరలను ఉచితంగా పంపిణీ చేస్తున్నా ఎక్కువ మంది గిరిజనులు ఉపయోగించకపోవడం వల్ల ఫలితం కనిపించడంలేదు. దోమల నివారణ మందు పిచికారీకి కూడా తగిన సహకారం లభించడం లేదు.

రెండు రకాల పరీక్షలతో నిర్ధారణ

మలేరియా నిర్ధారణకు రక్తపూత, ర్యాపిడ్ డయాగ్నస్టిక్ టెస్ట్ కిట్ (ఆర్‌డీటీ) ద్వారా పరీక్షిస్తారు.

- ఆడ ఎనాఫిలిస్ దోమ వల్లే మలేరియా వ్యాపిస్తుంది. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి.
- వాటర్ ట్యాంకుల మూతలు బిగించి ఉంచాలి.
- ఇంట్లో తప్పనిసరిగా దోమతెరలు వాడాలి.
- నీటి నిల్వలు లేకుండా జాగ్రత్త వహించాలి.
- జ్వరమేదైనా రక్త పరీక్ష చేయించుకోవాలి.
- మలేరియా వ్యాధి వచ్చినట్లు నిర్ధారిస్తే పూర్తి చికిత్స తీసుకోవాలి.
- జ్వరం వచ్చిన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆరోగ్య కార్యకర్తలకు సమాచారాన్ని అందించాలి.



ఆర్‌డీటీ పరీక్షలతో..

వ్యాధి నిర్ధారణకు గత కొద్ది కాలంగా ఆర్‌డీటీ పరీక్షలు చేస్తున్నారు. మలేరియా నాలుగు రకాలు. ప్లాస్మోడియం ఫాల్సీపారమ్, ప్లాస్మోడియం వివాక్స్, ప్లాస్మోడియం మలేరియో, ప్లాస్మోడియం ఒవేల్. జిల్లాలో రెండే ప్రభావం చూపిస్తుండగా ప్లాస్మోడియం ఫాల్సీపారమ్ కేసులు అధికమని గుర్తించారు. ప్లాస్మోడియం ఫాల్సీపారమ్ మూడు రోజులు, ప్లాస్మోడియం వివాక్స్‌కు 14 రోజుల చికిత్స అందిస్తారు. ప్లాస్మోడియం వివాక్స్ బాధితులకు క్లోరోక్విన్ ప్రైమాక్విన్, ఫాల్సీపారమ్‌కు ఆర్టీమిషన్ ఇన్ బేస్డ్ థెరపీ, ప్రైమాక్విన్ మందులు అందిస్తారు.

వ్యాధి లక్షణాలు ఇవీ..

మలేరియా బారిన పడిన వ్యక్తికి రోజు విడిచి రోజు జ్వరం రావడం, చలితో కూడిన వణుకు, తలనొప్పి, చమటలు పట్టం వంటి లక్షణాలు కనిపిస్తాయి. వెంటనే డాక్టరుని సంప్రదించి వైద్య పరీక్షలు చేయించుకోవాలి. ఏ మాత్రం నిర్లక్ష్యం చేసినా ప్రాణాల మీదకు తెస్తుంది. ఎర్ర రక్త కణాలు విచ్ఛిన్నం, కాలేయం, కిడ్నీలు, మెదడు వంటి అవయవాలు దెబ్బతింటాయి.

ఏటేటా పెరుగుతున్న కేసులు

అనకాపల్లి జిల్లాలో 2023వ సంవత్సరంలో 175 మలేరియా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. 2024వ సంవత్సరానికి వచ్చేసరికి 84 కేసులు పెరిగి 259కి చేరారు. ఈ సంవత్సరం ఇంతవరకు 80 మంది మలేరియా బారిన పడ్డారు.

'తాండవ' పనులకు నిధులు ఇవ్వండి

- మంత్రి రామానాయుడుకు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ వినతి



రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామనాయుడుకు వినతిపత్రం ఇస్తున్న తాండవ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కరక సత్యనారాయణ

నాతవరం, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): తాండవ రిజర్వాయర్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని తాండవ ప్రా జెక్టు కమిటీ చైర్మన్ కరక సత్యనారాయణ, గురువారం రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామనాయుడుని కలసి వినతిపత్రం అంద జేశారు. కాకినాడ జిల్లా తుని పట్టణానికి వచ్చిన మంత్రిని తాండవ నీటిసంఘాల అధ్యక్షులతోపాటు కలిశారు. తాండవ రిజర్వాయర్‌కు సంబంధించి 103 పనులకు 14 కోట్ల రూపాయలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి రామానాయుడును కలిసినవారిలో టీడీపీ మండల అధ్యక్షుడు నందిపల్లి వెంకటరమణ, అపన దివాణం, తదితరులు వున్నారు.

టెన్త్ టాపర్‌కు అభినందనలు



వెంకట జయ, ఆమె తల్లిదండ్రులతో మాట్లాడుతున్న డీఈవో అప్పారావు నాయుడు

లంకెలపాలెం, ఏప్రి ల్ 24 (ఆంధ్రజ్యోతి) పదవ తరగతి పరీక్షల్లో ప్రభుత్వ విద్యా సం స్థల్లో జిల్లా టాపర్‌గా నిలిచిన ఆర్సి వెంకటజయను గురువారం జిల్లా విద్యాశాఖాధికారి గిడ్డి అప్పారావు నాయుడు అభినందించా రు. ఈ మేరకు గురువారం డీఈవో పెదముషిడివాడ హైస్కూల్ ఉపాధ్యాయ సిబ్బందితో కలిసి వెంకటజయ స్వగ్రామం గండివానిపాలెం వెళ్లి వెంకటజయకు ఘనంగా సత్కరించారు. ఆమె తల్లిదండ్రులు గంగరాజు, మహేశ్వరిలతో మాట్లాడారు. ఉన్నత చదువులు చదివి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. పరవాడ మండలంలో రెండో స్థానంలో నిలిచిన పల్లా అనుష్కను డీఈవో సత్కరించి అభినందలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పల్లా అప్పారావు, కలవలపల్లి సత్యనారాయణ, ఆర్సి అప్పారావు, హెచ్ఎం కృష్ణ, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఐకానికా సిటీ ఆఫ్ గోల్డ్‌కు శంకుస్థాపన

- బ్రోచర్ విడుదల చేసిన చినజీయరు స్వామి



బ్రోచర్ విడుదల చేస్తున్న చినజీయరు స్వామి, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, చైర్మన్ కొట్టు మురళీకృష్ణ, ఎండీ సంతోష్ తదితరులు

విశాఖపట్నం, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నం రుషికొండ ఐటీ పార్కులో మిలీనియం టవర్స్‌ను ఆనుకొని ఉన్న ఎన్‌సీసీకి చెందిన 97 ఎకరాల్లో 'ఐకానికా సిటీ ఆఫ్ గోల్డ్' ప్రాజెక్టుకు గురువారం త్రిదండి చినజీయరు స్వామి శంకుస్థాపన చేసి, బ్రోచర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ప్రాజెక్టులో అన్ని వసతులు సమకూరుస్తున్నారని, దేవాలయం ఉండేలా చూడాలని సూచించారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ గోవా, బెంగుళూరు నగరాలు కలిసినట్టు విశాఖపట్నం ఉంటుందని, ఈ ప్రాజెక్టు మోడల్‌గా నిలుస్తుందన్నారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో టీసీఎస్, గూగుల్ వంటి కంపెనీలు విశాఖపట్నం వస్తున్నాయని, పర్యాటక ప్రాజెక్టులు ప్రారంభమవుతున్నాయని, దీంతో రియల్ ఎస్టేట్ రంగం ఊపందుకుంటుందన్నారు. ఐకానికా గ్రూపు చైర్మన్ కొట్టు మురళీకృష్ణ మాట్లాడుతూ బెంగళూరు, హైదరాబాద్ తరహాలో ఇక్కడ ఐకానిక్ సిటీని నిర్మిస్తామన్నారు. మై హోమ్స్ అధినేత జూపల్లి రామేశ్వరరావు మాట్లాడుతూ గోవాను మించిన అందాలు విశాఖలో ఉన్నాయన్నారు. ఐకానిక్ గ్రూపు మేనేజింగ్ డైరెక్టర్ సంతోష్ మాట్లాడుతూ 97 ఎకరాల విస్తీర్ణంలో విల్లాలు, అపార్ట్‌మెంట్లు, ఆస్పత్రి, స్టార్ హోటల్, కన్వెన్షన్ సెంటర్ వంటివి నిర్మించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అల్లూరి రంగరాజు, అల్లూరి సీతారామరాజు, వేణు, కార్పొరేటర్ లొడగల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ గ్యారంటీ కోర్సు

- గెస్ట్ ఫ్యాకల్టీ కోసం దరఖాస్తుల ఆహ్వానం

ఎలమంచిలి, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): వచ్చే విద్యా సంవత్సరం 2025-26 నుంచి ఎలమంచిలి గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ గ్యారంటీ ఇచ్చే బీకాం (బీఎఫ్ఎస్ఐ)కోర్సు నిర్వహణకు రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఎంపిక చేసిందని ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. జిల్లాలో ఎలమంచిలి కళాశాలను ఈ అరుదైన కోర్సుకు ఎంపిక చేయడం గొప్ప విషయమన్నారు. బ్యాంకింగ్ ఫైనాన్స్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్ అనే పేరు కలిగిన ఈ కోర్సును పూర్తి చేసే విద్యార్థులకు వారి ఇంటర్న్‌షిప్‌లో స్కాలర్‌షిప్ ఇవ్వడంతో పాటు కోర్సు పూర్తి చేసిన తరువాత ఉద్యోగాలను కూడా అందివ్వనున్నట్టు తెలిపారు. కాగా వచ్చే విద్యా సంవత్సరంలో గెస్ట్ ఫ్యాకల్టీగా పనిచేయడానికి అర్హత కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్టు ప్రిన్సిపాల్ తెలిపారు. ఎంఎస్‌సీకి సంబంధించి ఎనలటికల్ కెమిస్ట్రీ ఫిజిక్స్, కామర్స్, బోటని, హిస్టరీ, ఇంగ్లీషు సబ్జెక్టులలో ఒక్కో ఖాళీ ఉన్నాయన్నారు.

సంబంధిత సబ్జెక్టులలో పోస్ట్ గ్రాడ్యుయేషన్‌లో 55 శాతం మించి మార్కులు కలిగిన అభ్యర్థులు ఈ పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. వీటితో పాటు యూజీసీ నియమ నిబంధనల ప్రకారం నెట్, స్లెట్, పీహెచ్‌డి ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యం ఇస్తామన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు కళాశాలలో దరఖాస్తులు సమర్పించి ఈ నెల 29వ తేదీ మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగే ఇంటర్వ్యూకు హాజరు కావాలని తెలిపారు. వీరితో పాటు 2024-25 విద్యా సంవత్సరంలో కళాశాలలో గెస్ట్ ఫ్యాకల్టీగా విధులు నిర్వర్తించిన అధ్యాపకులు కూడా ఈ ఇంటర్వ్యూకు హాజరు కావాలని కోరారు.

పోలవరం ఎడమ కాలువ పనుల పరిశీలన



కాలువ పనులను పరిశీలిస్తున్న ఆర్డీవో వీవీ రమణ

పాయకరావుపేట, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): పాయకరావుపేట వద్ద తాండవ షుగర్స్ వెనుక, దుర్గానగర్, దుర్గాకాలనీ, రాజీవ్‌నగర్‌కాలనీ ప్రాంతాల్లో జరుగుతున్న పోలవరం ఎడమ కాలువ తవ్వకం, కొండను తవ్వేందుకు చేపడుతున్న కంట్రోల్ బ్లాస్టింగ్ పనులను గురువారం నర్సీపట్నం ఆర్డీవో వి.వెంకటరమణ, డీఎస్పీ శ్రీనివాసరావు పరిశీలించారు. పనులు మందకొడిగా జరుగుతుండడానికిగల కారణాలను కాంట్రాక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ సభ్యుడు కశింకోట సత్తిబాబు మాట్లాడుతూ, కొండను తవ్వేందుకు కొద్ది కొద్దిగా బ్లాస్టింగ్ చేయాలని అధికారులు ఆదేశిస్తున్నా కాంట్రాక్టర్ పట్టించుకోవడం లేదన్నారు. వరుసగా 12 నుంచి 15 చోట్ల 16 అడుగుల లోతున డ్రిల్లింగ్ చేసి, ఒకేసారి పేలుళ్ల జరపడం వల్ల సమీపంలోని ఇళ్ల దెబ్బతింటున్నాయన్నారు. పేలుళ్ల జరిపేటప్పుడు ముందుగా సమాచారం ఇవ్వడం లేదన్నారు. దీనిపై ఆర్డీవో మాట్లాడుతూ, ఇక నుంచి కొద్దికొద్దిగా బ్లాస్టింగ్ పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పేలుళ్ల వల్ల కలుగుతున్న ఇబ్బందులను కలెక్టర్ దృష్టికి తీసుకెళతామని చెప్పారు ఈ కార్యక్రమంలో పోలవరం ఎడమ కాలువ ప్రాజెక్టు ఈఈ రామకోటేశ్వరరావు, డీఈ పి.గోపాలకృష్ణ, టీడీపీ మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు, జనసేన పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జి గెడ్డం బుజ్జి, ఎంపీటీసీ సభ్యురాలు ఎం.రమాకుమారి, తహసీల్దార్ జి.సత్యనారాయణ, సీఐ జి.అప్పన్న, తదితరులు పాల్గొన్నారు.

శరవేగంగా విత్తన గిడ్డంగి

... 5వ పేజీ తరువాయి

గోదామును అందుబాటులోకి తేవడానికి అధికారులు ప్రయత్నిస్తున్నారు. నిర్మాణం పూర్తయిన తరువాత విత్తన శుద్ధికి అవసరమైన యంత్రాలను ఏర్పాటు చేస్తారు. రానున్న ఖరీఫ్‌కు ఎప్పటి మాదిరిగానే విజయనగరం జిల్లాలోని గోదాము నుంచి విత్తనాలు సరఫరా అవుతాయి. 2026 ఖరీఫ్ నుంచి గంధవరం నుంచి విత్తనాల సరఫరా జరుగుతుంది. అనకాపల్లితోపాటు విశాఖ, అల్లూరి సీతారామరాజు జిల్లా రైతులకు కూడా ఇక్కడి నుంచే విత్తనాలను సరఫరా చేస్తారు. గత వైసీపీ ప్రభుత్వం శ్రద్ధ చూపి వుంటే నాలుగేళ్ల క్రితమే ఈ కేంద్రం అందుబాటులోకి వచ్చి వుండేదని రైతులు అంటున్నారు.

విశాఖ, అల్లూరి జిల్లాల్లో సైతం విత్తన గోదాములు?

విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో కూడా విత్తన శుద్ధి, నిల్వ గోదాములు నిర్మించడానికి ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు ప్రతిపాదనలు తయారు చేసినట్టు తెలిసింది. అల్లూరి జిల్లాలోని చింతపల్లి, విశాఖ జిల్లాలోని పద్మనాభం మండలం కృష్ణాపురం వద్ద వీటిని నిర్మించడానికి ఇప్పటికే భూ సేకరణ పూర్తయినట్టు సమాచారం.

మత్స్యకారులకు 'భరోసా' రేపు

... 5వ పేజీ తరువాయి

మండల పరిషత్ కార్యాలయం వద్ద ఏర్పాట్లు చేపడుతున్నామన్నారు. కాగా ఈ కార్యక్రమానికి మత్స్యకారులంతా హాజరుకావాలని టీడీపీ మండల అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేశ్ కోరారు. ఈ సమావేశంలో మత్స్యకార నాయకులు మేరుగు నాగేశ్వరరావు, గోసల చినతాతారావు, ఎరుపిల్లి అప్పలరాజు, గరికిన సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

పప్పుశెట్టిపాలెం సర్పంచ్ చెక్ పవర్ రద్దు

... 5వ పేజీ తరువాయి

డ్రా చేసినట్టు నిర్ధారించారు. అనంతరం సామాజిక భవన నిర్మాణంలో రూ.2.94 లక్షలు దుర్వినియోగమైనట్టు నివేదికను తయారు చేసి ఉన్నతాధికారులకు అందించారు. దీంతో సర్పంచ్ విజయలక్ష్మి చెక్‌పవర్ రదుచేసి, దుర్వినియోగం చేసిన నిధులను ఆమె నుంచి రికవరీ చేయాలని ఎంపీడీవోను డీపీవో ఆదేశించారు.

క్రైం... crime news

రైలు నుంచి జారి పడి గుర్తు తెలియని మహిళ మృతి

కశింకోట, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి) : రైలు నుంచి జారి పడి ఓ గుర్తు తెలియని మహిళ మృతి చెందిందని తుని రైల్వే పోలీస్ స్టేషన్ ఎస్ఐ శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెల్లవారుజామున 4 గంటల సమయంలో ఎలమంచిలి రైల్వే స్టేషన్ పరిధిలో ఉన్న నర్సింగబిల్లి రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైందన్నారు. ఆమెకు సుమారు 35 ఏళ్ల వయస్సు ఉంటుందని, ఆకు పచ్చని రంగు చీర, గోల్డ్ కలర్ జాకెట్టు ధరించి ఉందని చెప్పారు. మృతదేహాన్ని తుని ఏరియా ఆస్పత్రికి తరలించామన్నారు. ఆమె వివరాలు తెలిస్తే 9490619020 నంబరును సంప్రతించాలని ఆయన కోరారు.

చెట్టు పైనుంచి పడి గీత కార్మికుడి మృతి

నక్కపల్లి, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): తాటిచెట్టు పైనుంచి పడి ఓ గీత కార్మికుడు మృతి చెందాడని హెడ్ కానిస్టేబుల్ వెంకట్రావు గురువారం తెలిపారు. దీనికి సంబంధించి ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని దేవవరం గ్రామానికి చెందిన గీత కార్మికుడు దమ్ము అప్పలకొండ(41) బుధవారం తాటిచెట్టు ఎక్కి కమ్మలు కొడుతుండగా ప్రమాదవశాత్తూ కింద పడిపోయాడు. అతనిని కుటుంబసభ్యులు తుని ఆస్పత్రికి తరలించగా, మెరుగైన వైద్యం కోసం అక్కడి నుంచి కాకినాడ తరలించారు. కాకినాడ ఆస్పత్రిలో చికిత్సపొందుతూ బుధవారం రాత్రి మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

అతిగా మద్యం సేవించి మృతి

రేలుగుంట, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): కూలి పనుల నిమిత్తం తమిళనాడు నుంచి వడ్డిప వచ్చిన ఒక వ్యక్తి అతిగా మద్యం సేవించి ప్రాణాలు కోల్పోయాడు. ఎస్ఐ రామకృష్ణారావు అందించిన వివరాల ప్రకారం.. విల్లుపురానికి చెందిన దయానిధి, మండలంలోని వడ్డివలో ఉన్న ఒక కన్‌స్ట్రక్షన్ కంపెనీలో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఇతని మేనమామ అయిన రమేశ్ కనగరాజ్ (42) ఈ నెల 19న తమిళనాడు నుంచి ఇక్కడకు వచ్చాడు. తనను డ్రైవర్‌గా చేర్చుకోవాలని మేనల్లుడిని కోరాడు. అయితే నీకు ఆరోగ్యం సరిగా లేదని, డ్రైవర్‌గా పనిచేయలేవంటూ కొంత డబ్బు ఇచ్చి ఇంటికి తిరిగి వెళ్లిపొమ్మని చెప్పాడు. రమేశ్ తమిళనాడు వెళ్లకుండా ఇక్కడే వుండి, నాలుగు రోజుల నుంచి మద్యం తాగుతున్నాడు. వేసవి కావడంతో డీహైడ్రేషన్‌కు గురై వడ్డిప నుంచి అర్ల వెళ్లే రహదారి పక్కన ఉన్న తోటలో నిర్జీవంగా పడివున్నాడు. గురువారం ఉదయం స్థానికులు చూసి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్ఐ రామకృష్ణారావు అక్కడకు వెళ్లి పరిశీలించారు. దయానిధి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

మృతుడు ముకుందరాజుపేట వాసి

అనకాపల్లి టౌన్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): స్థానిక రైల్వేస్టేషన్ గూడ్స్ షెడ్ జంక్షన్‌లో బుధవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి నక్కపల్లి మండలం ముకుందరాజుపేటకు చెందిన వి.నాగేశ్వరరావు(40)గా గుర్తించామని పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ శేఖరం తెలిపారు. మృతుడు భవన నిర్మాణ కార్మికుడని, రోజూ ఉదయం రైలులో అనకాపల్లికి వచ్చి ఉడ్‌పేటలోని వాటర్ ట్యాంక్ వద్ద భవన నిర్మాణ కార్మికులతో కలిసి పనులకు వెళ్తుంటాడన్నారు. రోజూ మాదిరిగానే బుధవారం కూడా అనకాపల్లి వచ్చిన నాగేశ్వరరావు సాయంత్రం వ్యాన్ ఢీకొన్న సంఘటనలో తీవ్ర గాయాలకు గురై చికిత్స నిమిత్తం ఎన్టీఆర్ వైద్యాలయానికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడన్నారు. కుటుంబసభ్యులు గురువారం వచ్చి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

విద్యుత్ షాక్‌తో రైతు మృతి

కె.కోటపాడు, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ షాక్‌తో రైతు మృతిచెందిన సంఘటన మండలంలోని చౌడువాడ శివారు మల్లంపాలెంలో గురువారం సాయంత్రం చోటు చేసుకుంది. మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలిలా వున్నాయి. వంటాకు వెంకటరమణ (49)కు పొలంలో విద్యుత్ బోరు వుంది. గురువారం సాయంత్రం ఇది ఆన్ కాకపోవడంతో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లి ఫ్యూజు వేస్తుండగా విద్యుత్‌షాక్‌కు గురై కిందపడిపోయాడు. ఇది గమనించిన స్థానికులు వెంటనే ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్టు వైద్యులు చెప్పారు. భర్త మృతిపై భార్య సత్యవతి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

గంజాయి స్మగ్లర్ అరెస్టు

నాతవరం, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): సుమారు 14 సంవత్సరాల నుంచి పరారీలో ఉన్న అంతర్ రాష్ట్ర గంజాయి స్మగ్లర్ పంగన్ దేవన్‌ను అరెస్టు చేసినట్టు నాతవరం పోలీసులు తెలిపారు. 2011లో 450 కిలోల గంజాయితో తమిళనాడు రాష్ట్రానికి చెందిన పంగన్ దేవన్‌ను నాతవరం పోలీసులు పట్టుకున్నారు. అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించారు. కొంతకాలం తరువాత బెయిల్‌పై బయటకు వచ్చిన దేవన్.. అప్పటి నుంచి కోర్టు వాయిదాలకు హాజరుకావడం లేదు. దీంతో కోర్టు అరెస్టు వారెంట్ జారీ చేయడంతో నాతవరం కానిస్టేబుల్ లోవరాజు, కృష్ణాదేవిపేట ఏఎస్ఐ వెంకటరావు. ఆంధ్ర, తమిళనాడు రాష్ట్రాల సరిహద్దులో పంగన్ దేవన్‌ను పట్టుకుని కోర్టులో హాజరు పరిచారు.

కేజీహెచ్ వైద్యులకు షోకాజ్

- ఈ నెల 18న మంత్రి పర్యటన సమయంలో ఆస్పత్రిలో లేని ఏడుగురు వైద్యులకు నోటీసులు
- 22న డీఎంఈ పర్యటనలో కానరాని ఆరుగురు వైద్యులకు కూడా...

విశాఖపట్నం, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా ఉన్నారనే అభియోగంపై కేజీహెచ్‌లో పది మందికిపైగా వైద్యులకు ఉన్నతాధికారులు షోకాజ్ నోటీసులను జారీచేశారు. ఈ నెల 18న జిల్లా ఇన్‌చార్జి మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి ఆస్పత్రిని తనిఖీ చేశారు. ఆ సమయంలో కొందరు వైద్యులు లేకపోవడాన్ని గుర్తించిన ఆయన సీరియస్ అయ్యారు. విధి నిర్వహణలో లేని వైద్యులకు షోకాజ్ నోటీసులు జారీచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఏడుగురు వైద్యులకు ఆస్పత్రి ఉన్నతాధికారులు నోటీసులు జారీచేశారు. వీరిలో గ్యాస్ట్రో ఎంట్రాలజీ విభాగాధిపతి డాక్టర్ ఎల్ఆర్ఎస్ గిరినాథ్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీదేవి, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ వంశీయాదవ్, డాక్టర్ మోహన్‌వంశీ, నెఫ్రాలజీ విభాగాధిపతి డాక్టర్ జి.ప్రసాద్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ రత్నప్రభ, డాక్టర్ ఐఎస్ అనిత ఉన్నారు. అలాగే, ఈ నెల 22న అదనపు డీఎంఈ డాక్టర్ డి.వెంకటేశ్వరరావు ఆస్పత్రిని సందర్శించారు. ఆయన ఓపీతోపాటు క్యాజువాల్టీని పరిశీలించారు. ఆ సమయంలో పలువురు వైద్యులు విధుల్లో లేకపోవడాన్ని గుర్తించారు. కొందరు ఉన్నా రూముల్లో, ఇతర పనుల్లో ఉన్నట్టు గుర్తించారు. వారికీ షోకాజ్ నోటీసులు జారీచేయాలని ఆయన ఆదేశించారు. ఈ మేరకు ఆస్పత్రి అధికారులు ఎమర్జెన్సీ మెడిసన్ విభాగాధిపతి డాక్టర్ వీఎస్ఎన్ మూర్తి, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.నరసింగరావు, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆర్.కిరణ్‌కుమార్, క్యాజువాల్టీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జేఎస్‌కేవై చక్రవర్తి, అనస్థీషియా టెక్నీషియన్ డాక్టర్ సీహెచ్ అమర్‌బాబు, హెడ్ నర్స్ కె.సుజాతకు షోకాజ్ నోటీసులు జారీచేశారు. దీనికి సంబంధించి వారి నుంచి వివరణ తీసుకున్న తరువాత చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

డీఎల్‌పురం పంచాయతీకి రాష్ట్రస్థాయి పురస్కారం

నక్కపల్లి, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని డీఎల్‌పురం సర్పంచ్ కిల్లాడ రామకృష్ణ ఉత్తమ పంచాయతీ అవార్డును అందుకున్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా గురువారం మంగళగిరిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కృష్ణతేజ.. సర్పంచ్ రామకృష్ణ, కార్యదర్శి నరసింహారావులకు పురస్కారాన్ని అందించారు.

చికెన్ ధరలు

బ్యాగ్	రూ.లలో
రైతు ధర	100.00
లైవ్ ధర	120.00
విత్ స్కిన్	210.00
స్కిన్ లెస్	220.00

కోడి గుడ్లు (నెక్)

వంద గుడ్లు	రూ.లలో
విశాఖపట్నం	425
విజయనగరం	429
శ్రీకాకుళం	429